సాక్షి 24|7

పెద్దపల్లి

మంగళవారం 2-1-2018

ఆశల వెలుగులు

జిల్లా వెలిగిపోతోంది. ఆశల వెలుగులు విరజిమ్ముతూ కొత్త సంవత్సరం.. మొదటి రోజు సోమవారం రాత్రి పెద్దపల్లి పట్టణం జిగేల్‌మంది. విద్యుత్ దీపాల కాంతులు కనువిందు చేశాయి. ఈ చిత్రాన్ని 'సాక్షి' డ్రోన్ కెమెరా సాయంతో బంధించింది.


- మర్రి సతీష్‌కుమార్, సాక్షి ఫొటోగ్రాఫర్, పెద్దపల్లి



రాత్రి పూట విద్యుత్ దీపాల వెలుగుల్లో పెద్దపల్లి టౌన్ ఏరియల్ వ్యూ

ఏదీ గ్రామజ్యోతి వెలుగులు

- నిధులు, విధులు లేవు.. నిస్తేజంగా కమిటీలు
- ఎంపీలు, ఎమ్మెల్యేల 'దత్తత'ల్లో అభివృద్ధి అంతంతే
- గ్రామజ్యోతిలో దత్తతకు ప్రజాప్రతినిధుల పెద్దపీట
- మంత్రులు, ఎమ్మెల్యేల బాటలో అధికారులు, పోలీసులు
- ఆరంభశూరత్వంగానే దత్తత గ్రామాల అభివృద్ధి





అభివృద్ధికి దూరంగా ఉన్న పల్లెలను ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రవేశపెట్టిన 'గ్రామజ్యోతి' కార్యక్రమం మిణుకు మిణుకుమంటోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 1,022 గ్రామాలకు 397 గ్రామాలను దత్తత తీసుకున్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు జతకడుతుండగా, అధికారులు, పోలీసుల దత్తత గ్రామాలు నిరాధరణకు గురవుతున్నాయి. ఇందుకు అధికారుల బదిలీలు ఓ కారణమైనప్పటికీ... ప్రభుత్వశాఖలవారీగా అప్పగించిన 'దత్తత'ను ఆ తర్వాత వచ్చిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇదే సమయంలో ఏడు అంశాలపై వేసిన గ్రామకమిటీలు సైతం నిధులు, విధులు లేక నిస్తేజంగా మారాయి. ఈ నేపథ్యంలో 2015 ఆగస్టు 18న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గామజ్యోతి' ఎలా సక్సెస్ అవుతుందన్న చర్చ జరుగుతోంది.

- సాక్షిప్రతినిధి, కరీంనగర్

- వివరాలు 2లో▸

మినీ FOCUS నిర్మల్‌లో 'తేనెశుద్ధి' - 7లో.

గాడిన పడేనా!

నేడు జిల్లాకు కర్ణన్ ● కలెక్టరేట్‌లో సమీక్ష

సాక్షి,పెద్దపల్లి: ప్రభుత్వ ఉదాసీనత...అధికారుల నిర్లక్ష్యం...ఉద్యోగుల అవినీతి... ప్రజలకు అందని సేవలు...వెరసి జిల్లా పరిపాలన అస్తవ్యస్థంగా మారుతోంది. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చిన్నజిల్లాలకు పురుడు పోసింది. కానీ ఎలాంటి ఉద్యమాలు లేకుండానే పుట్టుకొచ్చిన పెద్దపల్లి జిల్లాలో పరిపాలన గాడితప్పుతోంది. ఓ వైపు పూర్తిస్థాయి అధికారులను ఇవ్వడంలో ప్రభుత్వం ఆసక్తి కనపరచడం లేదు. మరోవైపు కొందరు అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండగా, మరికొందరు ఇదే అదనుగా అవినీతికి తెరలేపుతున్నారు. పర్యవేక్షణ కరువవడంతో ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ఫలితంగా అనేక పథకాలు - మిగతా 2లో▸





- రూ.3కోట్ల మద్యం తాగేశారు
- చలిని లెక్కచేయని బీరుబలులు
- పల్లెల్లోనూ పెరిగిన జోష్
- పోలీసుల తనిఖీలతో తగ్గిన ప్రమాదాలు
- రోడ్లపై అర్ధరాత్రి వినిపించని వాహనాల మోత

కిక్కెక్కింది!

పెద్దపల్లి: అరె మామ.. ఏక్ పెగ్గులా.. అరె మామ.. ఏక్ పెగ్గులా.. అంటూ న్యూ ఇయర్ వేడుకలను జిల్లా ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. జిల్లాలో మందుప్రియులు లాస్ట్‌కిక్కును ఎంజాయ్ చేశారు. ఒక్కరోజే దాదాపు రూ.3కోట్ల మద్యం తాగేశారు. బీరుబలులు చలిని సైతం లెక్కచేయకుండా కేసులకు కేసులు ఖాళీ చేసేశారు. ఆదివారం సాయంత్రం నుంచే - మిగతా 2లో▸

గాడిన పడేనా!

▶మొదటిపేజీ తరువాయి

పక్కదారి పడుతున్నాయి. క్షేత్రస్థాయిలో పరిపాలనా ఫలాలు ప్రజలకు చేరువకాలేకపోతున్నాయి.

పర్యవేక్షణ కరువు

జిల్లా అధికార యంత్రాంగంపై పర్యవేక్షణ కరువైందనే విమర్శలున్నాయి. ఇటీవలి వరకు జేసీగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి ఇన్‌చార్జి కలెక్టర్‌గా కొనసాగారు. ఆయన పదవీవిరమణతో పరిస్థితి మరింత దిగజారినట్లయింది. కలెక్టర్, జేసీ, డీఆర్‌ఓ... మూడు కీలకమైన ఉన్నత పోస్టులకు ఇన్‌చార్జీలే ఉండడంతో పర్యవేక్షణ అంత సులువు కాదనే వాదన వినిపిస్తోంది. కర్ణన్ ఇప్పటికే మంచిర్యాల కలెక్టర్, ఉట్నూరు ఐటీడీఏ ఇన్‌చార్జి పీడీగా జోడు పదవుల్లో ఉన్నారు. ఆయనకు జిల్లాకు సంబంధించిన కీలకమైన కలెక్టర్, జేసీ బాధ్యతలు అప్పగించారు. అలాగే మంథని ఆర్‌డీవోగా ఉన్న పద్మయ్యకు డీఆర్‌ఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. వీటితో పాటు జిల్లాలో చాలా పోస్టులు ఇన్‌చార్జీలతోనే నెట్టుకొస్తున్నారు. ఫలితంగా పరిపాలన అనుకున్న మేర వేగంగా సాగడం లేదనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూశుద్ధీకరణ పనులను పరిశీలిస్తే అధికారుల పనితీరు తెలిసిపోతుందనే ప్రచారమూ ఉంది.

పట్టు సాధిస్తేనే...

జిల్లా అధికార యంత్రాంగంపై ఇన్‌చార్జి కలెక్టర్ కర్ణన్ పట్టు సాధిస్తేనే పరిపాలన గాడినపడే అవకాశం కనిపిస్తోంది. కొన్నిశాఖల్లో అధికారులు సంవత్సరాలుగా జిల్లాలో పాతుకుపోయారు. ముఖ్యంగా రెవెన్యూ విభాగంలో ఈ పరిస్థితి కాస్త ఎక్కువగా ఉంది. కొంతమంది తహసీల్దార్లు, వీఆర్‌వోలు ఏళ్ల తరబడి ఒకే చోట పనిచేస్తున్నారు. దీంతో అక్కడ అవినీతి రాజ్యమేలుతోంది. ప్రజలు ఎవరికీ చెప్పుకోవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. కొన్ని మండలాల్లో తహసీల్దార్ల అవినీతి బహిరంగ రహస్యమే అయినా, కనీస చర్యలు కనిపించడం లేదు. జిల్లాలో కాళేశ్వరం ప్రాజెక్ట్, సింగరేణిసంస్థకు సంబంధించిన భూసేకరణ సాగుతూనే ఉంది. ఎన్నో సమస్యలు, మరెన్నో చిక్కులతో అది ఇంకా ఓ కొలిక్కి రావడం లేదు. పారిశ్రామికరంగంలో గణనీయమైన పురోగతి సాధించే అవకాశం ఉన్నా, అధికారులు ఆ దిశగా తీసుకున్న చర్యలు పెద్దగా లేవు. ఇన్‌చార్జి కలెక్టర్ కర్ణన్ యంత్రాంగంపై పట్టు సాధిస్తేనే, ప్రక్షాళన సాధ్యపడుతుంది. ఫలితంగా పరిపాలన గాడినపడుతుంది.

నేడు జిల్లాకు ఇన్‌చార్జి కలెక్టర్

కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా ఇన్‌చార్జి బాధ్యతలు చేపట్టిన మంచిర్యాల కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మంగళవారం తొలిసారి జిల్లాకు రానున్నారు. ఉదయం 10 గంటలకు ఆయన కలెక్టరేట్‌కు చేరుకుంటారు. అధికారులతో పరిచయ కార్యక్రమం అనంతరం, సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. 11 గంటలకు నీటిపారుదలశాఖపై జరిగే వీడియో కాన్ఫరెన్స్‌లో ఇక్కడి నుంచే పాల్గొంటారని అధికారి కవర్గాలు తెలిపాయి.

కిక్కెక్కింది!

▶మొదటిపేజీ తరువాయి

మొదలైన సంబరాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. పోలీసుల పకడ్బందీ చర్యలతో రోడ్డు ప్రమాదాలు జరుగకపోవడం సంతోషపడాల్సిన విషయం.

అర్ధరాత్రి దాకా వేడుకలు

జిల్లాలో 75 బ్రాందీషాపులు, 12బార్‌లు అర్ధరాత్రి వరకు మద్యం విక్రయించాయి. జిల్లా యువత స్నేహితులతో కలిసి పలు ప్రాంతాల్లో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకునేందుకు సరదాగా గడిపారు. మద్యంతోపాటు చికెన్, మటన్‌షాపుల్లోనూ జనం బారులుదీరారు. కిలోలకొద్దీ మటన్, చికెన్‌లను లాగించేశారు. రాత్రి ఒంటిగంట వరకూ నూతన సంవత్సర వేడుకలు కొనసాగాయి.

పట్టణాల్లో పోలీస్ భయం

పెద్దపల్లి, గోదావరిఖని, రామగుండం, సుల్తానాబాద్ పట్టణాల్లో పోలీసులు పకడ్బందీ బందోబస్తు చేపట్టారు. రాత్రి వేళ రోడ్లపై తిరగకుండా పోలీసులు ఎక్కడికక్కడే కట్టడి చేశారు. పోలీసులు వాహనాల్లో పర్యటిస్తూ డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. పెద్దగా ప్రమాదాలు జరుగకుండానే డిసెంబర్ 31 వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.

కానిస్టేబుల్‌కు తప్పని డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీ

జిల్లా కేంద్రం పెద్దపల్లిలో రాత్రి చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో కానిస్టేబుల్ సురేందర్ సైతం చిక్కారు. పట్టణంలో ఐదు బృందాలుగా విడిపోయి చేపట్టిన తనిఖీల్లో 20 మంది వరకు మందుబాబులు చిక్కారు. ఈ తనిఖీలతో రోడ్లపై యువత తిరిగేందుకు కాస్త ఆలోచించారు.

ఏవీ 'గ్రామజ్యోతి' వెలుగులు

సాక్షిప్రతినిధి, కరీంనగర్:

జిల్లా పేరు	మండలాలు	గ్రామాలు	హాబిటేషన్లు	దత్తత గ్రామాలు	ప్రజాప్రతినిధుల దత్తత	అధికారులు దత్తత	పోలీసుల దత్తత
కరీంనగర్	13	276	424	103	32	56	15
జగిత్యాల	15	327	410	149	27	101	21
పెద్దపల్లి	12	208	349	55	24	12	19
రాజన్నసిరిసిల్ల	10	211	330	72	12	47	13
	50	1022	1513	379	95	216	68

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడం, పంచాయతీలకు అధికారులను ఇచ్చి పటిష్ట పర్చడంలాంటి లక్ష్యాలతో రెండేళ్ల క్రితం 2015 ఆగస్టు 18న తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్రామజ్యోతి మొక్కుబడిగా మారింది. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి కలిగించాలనే విస్తృత ప్రయోజనంతో ఏర్పరిచిన ఈ పథకంలో ' గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక '(జీపీడీపీ)లను ఎప్పటికప్పుడు సంబంధిత కమిటీలు నిర్ణయించాలి. వీటి అమలుకు అప్పట్లో ప్రతి మండలానికి ఒక జిల్లాస్థాయి అధికారిని మండల మార్పు అధికారి పేరుతో నియమించారు. ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. పంచాయతీ స్థాయిలో అభివృద్ధి చెందడానికి ఏడు అంశాలతో ఏడు కమిటీలు ఏర్పాటుచేసి వాటికి చైర్మన్, కన్వీనర్లనూ నియమించారు. సంబంధిత గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామాభివృద్ధికి చొరవ చూపే యువత, ఉద్యోగులు తదితరులు ఈ కమిటీల్లో సభ్యులుగా ఉంటారు. అప్పట్లో ఈ కమిటీలకు ప్రత్యేక విధులు, నిధులను సమకూరుస్తామని చెప్పినా కాలక్రమంలో వాటిని మంజూరు చేయకపోవడంతో నిస్తేజంగా మారాయి. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితి గందరగోళంగా తయారైంది. గ్రామాలకు అభివృద్ధి నిధులు సకాలంలో అందకపోవడంతో పంచాయతీల్లో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది.

ప్రత్యేక నిధులేవి?

తలసరి గ్రాంటు, 14వ ఆర్థిక సంఘం నిధులు, వృత్తిపన్ను, ఎస్‌ఎఫ్‌సీ నిధులు తదితరాలు కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గ్రామ పంచాయతీలకు ఏడాదికి దాదాపు రూ.60 కోట్ల వరకు సమకూరుతున్నాయి. ఈ నిధులతోనే గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రచించి ఆ దిశగా పలుపనులకు ఈ నిధులు ఖర్చు చేస్తారు. గ్రామజ్యోతి పథకం కింద గ్రామాభివృద్ధి కమిటీలకు ప్రత్యేక నిధులు వస్తాయని ఆశించినా.. కొత్తగా కేటాయింపులు లేకపోవడంతో పాత నిధులతోనే కొత్తగా అభివృద్ధి పనులు చేసేదేముందని పలు కమిటీలు ఈ ప్రతిపాదనలను బుట్టదాఖలు చేశాయి. రెండేళ్ల క్రితం పథకం ప్రారంభమైనప్పుడు ఉమ్మడి జిల్లాలోని 50 మండలాల్లో మండలానికి నలుగురు చొప్పున సభ్యులను ఎంపిక చేసి 'గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక' (జీపీడీపీ)లపై శిక్షణను ఇచ్చారు. ఇందుకు దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. వారు తిరిగి గ్రామపంచాయతీల్లో తిరిగి అమలు చేయాలంటే నిధులు కావాలి. ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాకపోవడంతో ఆ శిక్షణ పడకేసింది. గ్రామాల్లో అంతర్గత రహదారులు, తాగునీరు, అంగన్‌వాడి, పంచాయతీ భవనాల నిర్మాణం, వైద్యం, విద్య తదితర పనులన్నింటికీ ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధుల గురించి అన్ని శాఖలు సమన్వయంతో చర్చించి ఏడాదికి కోట్లాది రూపాయాలతో అభివృద్ధి ప్రణాళికలను రచించాయి. ఈ ప్రణాళికలు ఐదేళ్ల మనుగడలో ఉండేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు. అయితే మొదటి ఏడాదే ఒక్క రూపాయి ప్రత్యేక నిధులు రాకపోవడంతో ఈ కార్యాచరణ అంతా అటకెక్కింది.

'దత్తత' గ్రామాలు దారికొచ్చేదెప్పుడు..... పల్లె ప్రజలకు ఏవి 'గ్రామజ్యోతి' వెలుగులు...

'గ్రామజ్యోతి'లో భాగంగా ఉమ్మడి కరీంనగర్‌లో ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు 379 గ్రామాలను దత్తత తీసుకున్నారు. ఆ గ్రామాల్లో 'దత్తత' ఆరంభశూరత్వంగానే మారింది. హుజూరాబాద్ నియోజకవర్గం ప్రాతినిథ్యం వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో, మండలానికి ఓ గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. హుజూరాబాద్ మండలంలో చెల్పూర్, జమ్మికుంట ఉమ్మడి మండలంలో సిరిసేడు, వీణవంక మండలంలో వీణవంకను దత్తత తీసుకున్నారు. ఐటీశాఖ మంత్రి కె.తారకరామారావు గంభీరావుపేట మండలంలో దేశాయిపేట, ముస్తాబాద్‌లో చీకోడు, సిరిసిల్లలో చీకోడు, ఎల్లారెడ్డిపేటలో రాజన్నపేటలను దత్తత తీసుకున్నారు. వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు నియోజకరవర్గంలోని వేములవాడ, చందుర్తి, కోనరావుపేట, కథలాపూర్, మేడిపల్లి మండలాల నుంచి ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. ఎమ్మెల్యే దత్తత తీసుకున్నా... అభివద్ధి మాత్రం దరిచేరడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కోరుట్ల మండలంలో సర్పరాజ్‌పల్లె, మెట్‌పల్లి మండలంలో వెల్లుల్ల, మల్లాపూర్ మండలంలో రాఘవపేట, ఇబ్రహీంపట్నం మండలంలో మూలరాంపూర్‌లను దత్తత గ్రామాలుగా ఎంచుకున్నారు. చాలా గ్రామాల్లో సిసి రోడ్లు, త్రాగునీటి సౌకర్యాల్లాంటి అన్ని సమస్యలు తీర్చినా, స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రసాంస్కతిక సారథి, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లితో పాటు బెజ్జంకి, గన్నేరువరం, ఇల్లంతకుంట, తిమ్మాపూర్ మండలాల్లో గ్రామాలను దత్తత తీసుకున్నారు. గ్రామాలను అన్నీ విధాలుగా అభివద్ధి చేస్తామని చెప్పడంతో గ్రామస్తుల్లో మొదటగా ఎంతో సంతోషం కలిగింది. అనంతరం ఆయన దత్తత గ్రామాలను అంతగా పట్టించుకోలేదన్న చర్చ ప్రజల్లో ఉంది. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ వెల్గటూరు మండలంలోని పాతగూడూరు, పెగడపల్లిలో ఆరెవెల్లి, గొల్లపల్లిలో రాఘవపట్నంలను దత్తత తీసుకున్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అత్యధికంగా దత్తత తీసుకున్న ఎమ్మెల్యేల జాబితాలో ఉన్నారు. బ్రాహ్మణపల్లి, రాగినేడులు, రాఘవాపూర్‌లు, ఓదెలలో కొలనూర్, నాంసానిపల్లి. కాల్వశ్రీరాంపూర్‌లో చిన్నరాతుపల్లి, పెద్దరాతుపల్లిలతో పాటు వెన్నంపల్లిలను దత్తత తీసుకున్నారు. చొప్పదండి ఎమ్మెల్యే బొడిగ శోభ చొప్పదండి మండలంలో భూపాలపట్నం, కొడిమ్యాలలో నల్లగొండ, మల్యాలలో నూకపల్లి, రామడుగులో గోపాల్‌రావు పేట, గంగాధరలో కురిక్యాల, బోయినపల్లిలో అనంతపల్లిలను దత్తత తీసుకున్నారు. మంథని నియోజకవర్గంలోని పాత ఏడు మండలాల్లోని ఏడు గ్రామాలను ఎమ్మెల్యే పుట్ట మధు దత్తత తీసుకున్నారు. మంథని మండలం ఆరెంద, కాటారం మండలం చింతకాని, కమాన్‌పూర్ మండలం(ప్రస్తుతం రామగిరి) సుందిళ్ల, మహాదేవపూర్ మండలం కాళేశ్వరం, ముత్తారం,మల్హర్ మండలం అన్‌సాన్‌పల్లి, మహాముత్తారం. ఆరెంద, చింతకాని, సుందిళ్ల గ్రామాల్లో అబివద్ధి వైపు అడుగులు పడుతుండగా..మిలిగిన గ్రామాల్లో అంతంత మాత్రంగానే పనులు జరిగాయన్న చర్చ ఉంది. రామగుండం నియోజకవర్గ పరిధిలోని రామగుండం మండలంలో ఉన్న ఎగ్లాస్‌పూర్ గ్రామం మండలాల పునర్వ్యవస్థీకరణలో ప్రస్తుతం అంతర్గాం మండల పరిధిలోకి చేరింది. ఈ గ్రామంలో 720 మంది ఓటర్లు ఉండగా...1200 మంది జనాభా ఉన్నారు. ఈ గ్రామాన్ని రామగుండం ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ దత్తత తీసుకున్నారు. అదే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామజ్యోతి కింద దత్తత తీసుకున్న 379 గ్రామాల్లో ప్రభుత్వం కేటాయించిన నిధులు తప్ప, ప్రత్యేక నిధులు విడుదల చేసిన దాఖలాలు లేకపోగా, ఎవరూ పట్టించుకోవడం లేదన్న చర్చ ఆ గ్రామాల్లో జరుగుతోంది.

**నిధులు, విధులు లేక..
నీరసించిన ఏడు కమిటీలు..**

గ్రామాభివృద్ధికి గ్రామజ్యోతిలో భాగంగా ఏడు కమిటీలు వేశారు. ఆ కమిటీలకు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరాణాధికారి తదితరులను చైర్మన్, కన్వీనర్లుగా నియమించారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణకు సర్పంచ్ చైర్మన్ కాగా, పంచాయతీ కార్యదర్శి కన్వీనర్. వైద్యం, పౌష్టికాహారంకు మహిళ వార్డు సభ్యురాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యకు మహిళ వార్డు సభ్యురాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వ్యవసాయంకు ఉపసర్పంచి చైర్మన్‌గా, వ్యవసాయ విస్తరణాధికారి కన్వీనర్‌లుగా వ్యవహరిస్తారు. మౌళిక సదుపాయాలకు సర్పంచి, పంచాయతీ కార్యదర్శిలు, సామాజిక భద్రత, పేదరిక నిర్మూలనకు వార్డు సభ్యుడు, పంచాయతీ కార్యదర్శి, సహజ వనరుల నిర్వహణకు సర్పంచ్ చైర్మన్‌గా, పంచాయతీ కార్యదర్శి/ఉపాధి క్షేత్ర సహాయకులు కన్వీనరుగా వ్యవహరిస్తారు. అయితే ఈ కమిటీల పనితీరు కూడ అంతంత మాత్రమే కావడంతో 'గ్రామజ్యోతి' లక్ష్యం నెరవేరడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.



శుభాకాంక్షల వెల్లువ

గోదావరిఖని/రామగుండం/పెద్దపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి. పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గవర్నర్ నరసింహన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



తెలంగాణ జలియన్‌వాలాబాగ్‌కు 22 ఏళ్లు



పాలకుర్తిలో 22 ఏళ్లక్రితం ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం, గోడపై తూటాలు తగిలిన గుర్తులు

- వెంటాడుతున్న నెత్తుటి గాయాలు
- 1995లో పాలకుర్తిలో ఏడు గంటలపాటు కాల్పులు
- నలుగురు నక్సలైట్లు, ఐదుగురు గ్రామస్తులు మృతి
- అదో పీడకల అంటున్న గ్రామస్తులు

పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో 1995, జనవరి 2న నిర్వహించిన ప్రజాకోర్టుపై పోలీసులు జరిపిన కాల్పుల్లో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో నలుగురు నక్సలైట్లు, ఐదుగురు గ్రామస్తులున్నారు. పీపుల్స్‌వార్ గ్రామాల్లో ప్రజాకోర్టును నిర్వహిస్తూ ప్రజా వ్యతిరేకులుగా ముద్రపడ్డ వారిని శిక్షించే కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లాలో కొనసాగించింది. ఇదే క్రమంలో పాలకుర్తి గ్రామంలోని కొందరిని చావడి వద్ద నిలబెట్టి ప్రశ్నిస్తున్న సమయంలో పోలీసులు దాడిచేసి కాల్పులకు దిగారు. ఈ ఉదంతాన్ని అప్పట్లో తెలంగాణ జలియన్‌వాలాబాగ్‌గా వర్ణిస్తూ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.

చెదిరిపోని గాయాలు..

పాలకుర్తిలో జరిగిన భీకర కాల్పుల ఘటన రాష్ట్రాన్ని కుదిపేసింది. 22 ఏళ్ల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్ అప్పట్లో రాష్ట్రంలోనే పెద్ద ఎన్‌కౌంటర్. గోడకు తూటాల గుర్తులు.. శరీరానికి చీల్చిన తూటా గాయాలు.. ఇప్పటికీ గ్రామంలో ఉన్నాయి. ఎన్‌కౌంటర్‌లో గ్రామస్తులు ముదాం శంకర్, దుర్గం బాపు, దుర్గం కిష్టయ్య, సోమిశెట్టి కనకయ్య, సాపిడి రాజయ్య మరణించారు. నలుగురు నక్సలైట్లు హతమయ్యారు. మృతుల్లో గ్రామస్తులే ఎక్కువగా ఉండడంతో అప్పుడు కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న వెంకటస్వామి హుటాహుటీన పాలకుర్తికి చేరుకున్నారు. జరిగిన సంఘటనపై విచారణకు ఆదేశించారు. కాల్పులు ఏకపక్షంగా జరిగినట్లు గుర్తించిన ప్రభుత్వం తమ తప్పిదం నుంచి బయట పడేందుకు మరణించిన గ్రామస్తుల కుటుంబాలను ఆదుకోవాలని నిర్ణయించింది. మృతుల భార్యలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది. ఒక్కో కుటుంబానికి ఎకరం చొప్పున భూమితోపాటు పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చారు. పాలకుర్తి సంఘటన తర్వాత ఇన్‌ఫార్మర్ల పేరిట నక్సలైట్లు, సానుభూతిపరుల పేరిట పోలీసులు ఇటో ఇద్దరిని, అటో ఇద్దరిని కాల్చి చంపారు.

'కాకా' సాయాన్ని గుర్తు చేసుకుంటున్న కుటుంబాలు..

తమ గ్రామంలో 22 ఏళ్ల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్ ఓ పీడకలని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ గ్రామస్తులు ఇప్పటికి ఆవేదన చెందుతున్నారు. కాల్పుల్లో గాయపడ్డ మాదాసు చంద్రయ్య, రావుల సురేందర్, దారవేని మల్లయ్య, ఆటో మల్లయ్య, జాడి రాజయ్య, రావుల నర్సింహులు గ్రామంలోనే నివసిస్తున్నారు. అయితే మాదాసు చంద్రయ్య రెండేళ్లపాటు ఆస్పత్రిలోనే చికిత్స పొంది కోలుకున్నాడు. మిగిలిన వారు మామూలు గాయాలతో బయటపడ్డారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో చాలా చోట్ల ఎన్‌కౌంటర్లు జరిగి గ్రామీణులు మరణించిన సందర్భాలున్నా పాలకుర్తిలో మాత్రం వెంకటస్వామి చొరవ ఐదుగురి కుటుంబాల్లో కొత్త జీవితం నింపింది. ఆ ఐదుగురు మృతుల భార్యలకు ప్రభుత్వ ఉద్యోగాలిప్పించడంతోపాటు శాశ్వతంగా ఇళ్లను నిర్మించి ఇచ్చారు. ఇది వెంకటస్వామి చేసిన సాయమేనని బాధిత కుటుంబాలు, గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు.


అమరుల స్మారక స్తూపం

ఏడాదిపాటు మంచంలోనే..



పాలకుర్తి కాల్పుల్లో గాయపడి చేయి పని చేయలేదు. దీంతో చేయిని తొలగిస్తామని హైదరాబాద్ వైద్యులు తెలిపారు. ఎంత ఖర్చయినా పరవాలేదు చేయి తొలగించొద్దని వేడుకున్నా. ఇందుకోసం 22 ఏళ్ల క్రితమే రూ.లక్ష ఖర్చు చేసి చేయిని కాపాడుకున్న. ఏడాది మంచంలోనే ఉన్న. ఇప్పటికి చేయి సరిగా పని చేయదు.

– మాదాసు చంద్రయ్య

తమ్ముడిని అన్యాయంగా చంపారు..



ఇంటి పక్కనే సమావేశం జరుగుతుంటే అక్కడికి మా తమ్ముడు కిష్టయ్య వెళ్లాడు. పోలీసుల కాల్పుల్లో అన్యాయంగా బలయ్యాడు. వెంకటస్వామి దయతో వాడి భార్యకు సర్కారు ఉద్యోగం వచ్చింది. వాడి భార్య రోడ్డు ప్రమాదంలో చనిపోయింది. ఆ తర్వాత వారి పిల్లలకు వారసత్వం కింద ఉద్యోగం ఇప్పించాలని అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదు.

– దుర్గం లక్ష్మి

డ్రంకెన్‌డ్రైవ్‌లో 280 మంది పట్టివేత


డ్రంకెన్‌డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసులు

కరీంనగర్ క్రైం: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా అదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 280 మంది పట్టుబడ్డారని సీపీ కమలాసన్ రెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని పోలీసులు ముందస్తుగా ప్రచారం చేసినా మందుబాబులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. ఈ సందర్భంగా 244 ద్విచక్ర వాహనాలు, ఏడు కార్లు, స్వాధీనం చేసుకున్నారు. సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం రోడ్డు నియమ నిబంధనలు ఉల్లఘించిన కేసుల్లో 67 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపిన 27 మంది మైనర్లకు వారి తలల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రంకెన్‌డ్రైవ్‌ను సీసీ కెమోరాలతో పాటు ప్రత్యేక వీడియో చిత్రకీరణ చేశారు.

12మంది మందుబాబులను పట్టుకున్న లేక్ పోలీసులు

మానేరు డ్యాం పరిసరాల్లో బహిరంగ ప్రదేశాల్లో సోమవారం మద్యం సేవిస్తున్న 12 మందుబాబులను పట్టుకున్నామని లేక్ ఎస్సై రవి తెలిపారు. వీరిపై వన్, టుటౌన్ పీఎస్‌లలో కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

జగిత్యాలలో 16 మంది..

జగిత్యాలక్రైం: జగిత్యాల జిల్లా కేంద్రంలో డిసెంబర్ 31 ఆదివారం రాత్రి మద్యం సేవించి వివిధ ప్రాంతల్లో వావానలు నడిపిన 16 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ట్రాఫిక్ ఎస్సై అంజయ్య తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అందరినీ మంగళవారం కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు.

25 మందిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు

వేములవాడ: డిసెంబర్ 31 రోజున పోలీసులు చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్‌లో 25 మందిపై కేసులు నమోదైనట్లు సీఐ ఎన్.వెంకటస్వామి తెలిపారు. డీఎస్పీ అవధాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పది బృందాలుగా విడిపోయి డ్రంక్ అండ్ డ్రైవ్, గాలింపు ఉధృతం చేశారు. దీంతో మందు, మజాలు చేసిన వారంతా రోడ్లపైకి రాకుండా తమతమ ప్రాంతాల్లోనే ఉండి వేడుకలు జరుపుకున్నారు. ఎలాంటి గొడవలు జరగలేదని సీఐ తెలిపారు. 2018కి స్వాగతం పలికే వేడుక ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

ఐదుగురిపై..

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి మండలాల్లో డిసెంబర్ 31 రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన ఐదుగురిపై డ్రంకెన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్సైలు శ్రీనివాస్‌గౌడ్, నరేశ్‌కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డిపేటలో ఇద్దరు, వీర్నపల్లిలో ముగ్గురిపై కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

ఆలయంలో చోరీ

బీర్‌పూర్(జగిత్యాల): మండలంలోని కొల్వాయి శ్రీసీతారామస్వామి ఆలయంలో సోమవారం వేకువజామున చోరీ జరిగింది. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ఎస్సై ఆరోగ్యం ఆదేశాల మేరకు రెండు రోజుల నుంచి మండలంలోని పలు ఆలయాల్లో రాత్రిపూట గ్రామసేవకులు కాపలా కాస్తున్నారు. రామాలయంలో ఆదివారం రాత్రి 1.30 వరకు గ్రామసేవకులు మెలకువతో ఉన్నారు. తర్వాత పక్కనే నిర్మిస్తున్న వసతి గదిలో పడుకున్నారు. ఇదే సమయంలో దొంగలు వచ్చి ఆలయ ద్వారం తాలం పగులగొట్టి అమ్మవారి మంగళసూత్రంతో పాటు రెండు హుండీలను తీసుకెళ్లారు. దొంగలు హుండీ తీసుకెళ్తున్న సమయంలో శబ్దం రావడంతో గ్రామసేవకులు ఆలయం దగ్గరకు వచ్చే సరికి దొంగలు పారిపోయారు. వెంటనే సర్పంచ్‌కు ఫోన్ చేయగా ఆయన అర్చకునితో కలిసి ఆలయానికి వచ్చారు. స్థానికులు, సర్పంచ్ ఉదయం ఆలయ పరి సర ప్రాంతంలో పరిశీలించగా తాళం పగులగొట్టిన హుండీలు కనిపించాయి. ఎస్సై ఆరోగ్యం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

మృతదేహంతో ఆందోళన


మృతదేహంతో ధర్నా చేస్తున్న కుటుంబసభ్యులు

గంభీరావుపేట(సిరిసిల్ల): గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన గూటం దేవయ్య(35) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని మృతదేహంతో గ్రామానికి చెందిన మణెవ్వ ఇంటి ఎదుట దేవయ్య బంధువులు ఆందోళన చేశారు. సముద్రలింగాపూర్ గ్రామానికి చెందిన మణెవ్వ వీఆర్‌ఏ ఉద్యోగానికి పట్టాదారుగా ఉంది. మణెవ్వ, గూటం రవి, గూటం దేవయ్య వంతుల వారీగా ఏడాదికి ఒకరు గ్రామంలో వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి దేవయ్య పనిచేస్తున్నాడు. అయితే ప్రభుత్వ నిబంధన ప్రకారం పట్టాదారు ఖాతాలోనే వేతనం జమ అవుతోంది. పట్టాదారు దేవయ్యకు ఏడు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని అతడి బంధువులు తెలిపారు. తన పేరుపై ఉన్న వీఆర్‌ఏ ఉద్యోగాన్ని తానే చేస్తానని మణెవ్వ వేతనం ఇవ్వకపోవడంతో ఈవిషయంలో చాలాసార్లు పంచాయితీలు జరిగాయి. కాగా, దేవయ్యకు ఏడు నెలలుగా వేతనం రాకపోవడం, అనారోగ్యానికి గురికావడంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహంతో మణెవ్వ ఇంటి ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఏడు నెలల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

హస్నాబాద్ సంఘటనపై విచారణ

జగిత్యాల క్రైం: జగిత్యాల మండలం హస్నాబాద్ గ్రామ శివారులో డిసెంబర్ 28న ఓ ప్రేమజంటపై హస్నాబాద్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు దాడిచేసి యువతిపై లైంగికదాడి చేశారు. బాధితురాలి బంధువులు గ్రామానికి చెందిన యువకుడిపై దాడిచేయడంతో ఈవిషయం వెలుగు చూసింది. అయితే పోలీసులకు ఎవరూ ఫిర్యాదు చేయకపోవడంతో ఈ సంఘటనపై లోతైన విచారణ చేపడుతున్నారు. జగిత్యాల మండలం చల్‌గల్, అంబారిపేట, హస్నాబాద్, లింగంపేట రైల్వేస్టేషన్, అంతర్గాం శివారు, ధరూర్ శివారు వరకు బైపాస్‌రోడ్ ఉండటంతో ప్రేమజంటలు ఆ ప్రాంతాలకు వస్తుంటాయి. దీనినే అదునుగా భావించిన కొంత మంది యువకులు వారిపై దాడులకు పాల్పడి వారి వద్ద ఉన్న విలువైన వస్తువులు, డబ్బులు లాక్కున్న సంఘనటలు వెలుగులోకి వస్తున్నాయి. చాలాకాలంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నా పోలీసులకు ఫిర్యాదు అందకపోవడంతో బయటకు రావడంలేదు. యువకులపై దాడిచేసిన వీడియో క్లిప్పింగ్‌లు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు.

కరెంటు బిల్లు కట్టమంటే కాల్చుకున్నాడు!

జమ్మికుంట(హుజూరాబాద్): కరెంట్ బిల్లు కట్టుమని తల్లి మందలించినందుకు కలత చెందిన ఓ కొడుకు ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన జమ్మికుంటలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన పచ్చిమట్ల శివ(32) కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషికుంటున్నాడు. ఇంటి కరెంట్ బిల్లు విషయంలో తల్లి మందలించడంతో మనస్తాపం చెందిన శివ మద్యం మత్తులో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. దాదాపు 85 శాతం కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న శివను బ్లూకోట్ పోలీసులు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక వైద్యుల సూచన మేరకు బంధువులు వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లాని చెప్పడంతో వెంటనే హైదరాబాద్‌కు తరలించారు. శివ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
31.3°/13.8°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/కనిష్ఠ
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 4 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	750
నందీశ్వర సాధారణ	14	350
రాజేశ్వరపురం ఏసీ	01	750
రాజేశ్వరపురం సాధారాణ	ఖాళీలేవు	350
లక్ష్మీగణపతి	03	250
పార్వతీపురం స్పెషల్	14	500
పార్వతీపురంసాధారణ	22	200
శివపురం	24	150
శంకరపురం	40	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి.

– వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	: 350
చికెన్	:	150	మటన్ కిలో	: 500
స్కిన్‌లెస్	:	140		- కరీంనగర్



నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి

Padi-Panta

జగిత్యాల అగ్రికల్చర్: సాగునీటి లభ్యతను బట్టి పంటలు సాగు చేస్తే రైతుకు లాభం జరుగుతుంది. సరైన దశల్లో నీరు అందించకపోతే పెట్టుబడులు సైతం మీద పడి అప్పుల ఊబిలో కూరుకపోయే అవకాశముంది. రబీలో నీటి యాజమాన్యాన్ని ఎలా పాటిస్తే పంటలు కాపాడుకోవచ్చనే దానిపై పొలాస వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మాధవి పలు విషయాలు వివరించారు.

సాగుచేసే పంటనుబట్టి నీరు అవసరం

ముఖ్యంగా భూమి, సాగు చేసే పంటను బట్టి నీటి అవసరం ఏర్పడుతుంది. భూమిలో నిలువ ఉండే నీటి పరిమాణం, ఇంకే గుణం వేర్వేరుగా ఉంటుంది. ఉదాహరణకు బంకమట్టి నేలల్లో నీరు త్వరగా ఇంకదు. ఇటువంటి నేలల్లో పత్తి సాగు చేస్తారు. ఇసుక నేలల్లో త్వరగా నీరు ఇంకుతుంది. ఈ నేలల్లో పెసర, మొక్కజొన్న, వేరుశనగ వంటి పంటలు సాగు చేస్తారు. నీటి నిల్వ సామర్థ్యం బంకమట్టి నేలల్లో రెండు రెట్లు అదనంగా ఉంటుంది. కాబట్టి బంకమట్టి నేలల్లో నీటి తడులు ఎక్కువ మోతాదు(దాదాపు 100–125 మి.మీ)లో తక్కువసార్లు, ఇసుక నేలల్లో తక్కువ మోతాదు (దాదాపు 50 మి.లీ)లో ఎక్కువసార్లు ఇవ్వవలసి ఉంటుంది. ప్రతి తడికి ఇవ్వవలసిన నీటి మోతాదు ఎట్టి పరిస్థితుల్లోను నేల నీటి నిల్వ సామర్థ్యాన్ని మించకూడదు.

నీరు ఎప్పుడు పెట్టాలంటే..

పంటలకు నీరు ఎప్పుడు పెట్టాలనేది సాగు చేసే పంటరకం, కాలపరిమితి, పెరిగే దశలు, వేర్ల లోతుపై ఆధారపడి ఉంటుంది. ఒక్క చెరుకు పంటకు తప్ప అన్ని పంటలకు పూత దశ అత్యంత కీలకమైనది. ఈ దశలో పంట నీటి ఎద్దడికి గురైతే దిగుబడి 50శాతం కన్నా ఎక్కువ తగ్గిపోయే అవకాశముంటుంది. మొక్క చిన్న దశ, పరిపక్వ దశలో నీరు పెడితే లాభం కన్నా నష్టమే ఎక్కువ. పత్తి, వేరుశనగలో విత్తిన 21రోజుల వరకు నీటి ఎద్దడి ఉంటేనే పూత సమంగా, ఎక్కువగా వస్తుంది. పరిపక్వ దశలో నీరు ఎక్కువ పెడితే పంటలు వాలిపోవడం, పంటకాలం పెరగడం, గింజ నాణ్యత చెడిపోవడం జరుగుతుంది.

నీరు అవసరమయ్యే సున్నిత దశలు

వరిపంటలో పిలకలు పెట్టే దశ, వెన్ను అంకురార్పణ, చిరుపొట్ట, పూత, గింజ పాలుపోసుకునే దశలు కీలకమైనవి. వరికి 1000–2250 మి.మీ నీరు అవసరముంటుంది. మొక్కజొన్నలో పూత దశ నుంచి గింజ గట్టిపడేవరకు కీలకమైనవి. మొక్కజొన్న, జొన్న, వేరుశనగకు 400–600 మి.మీ నీరు అవసరముంటుంది. జొన్నలో చిరుపొట్ట, పూత దశ నుంచి గింజ పాలుపోసుకునే వరకు కీలకమైనవి. పొద్దుతిరుగుడులో మొగ్గతొడగడం, పువ్వు వికసించడం, గింజ కట్టే దశలు కీలకమైనవి. పెసర, మినుము, పొద్దుతిరుగుడుకు 300–450 మి.మీ నీరు అవసరం. మినుములో పూత, గింజ గట్టిపడే దశ, కందిలో పూత, గింజ తయారయ్యే దశ, పత్తిలో పూతదశ నుండి కాయలు తయ్యారయ్యేవరకు కీలకమైనవి.

నీటి సామర్థ్యం పెంచాలంటే..

లోతు తక్కువగా ఉండే ఎర్రచెక్క నేలల్లో, అడుగును గట్టి పొర ఉన్న నేలల్లో లోతుగా దుక్కి చేయడం వల్ల భూమి బాగా గుల్లబారి, వర్షపు నీరు భూమిలో ఇంకుతుంది. లోతు దుక్కివల్ల మెట్ట పంటల్లో 35–40 శాతం దిగుబడి పెరుగుతుంది. రైతులు సంఘాలుగా ఏర్పడి ఒక ప్రాంతంలో ఒకే పంట వేసేలా నిర్ణయం తీసుకోవాలి. సాగు చేసే పంటలకు ఏ పద్ధతిలో, ఎప్పుడు నీరు పెట్టాలనే దానిపై అవగాహన కల్గి ఉండాలి. నీటి రసాయనిక లక్షణాలు, భూసార లక్షణాలను బట్టి పంటలు ఎంపిక చేసుకుని, ఏ ఏ దశల్లో నీరు పెడితే దిగుబడి వస్తుందో తెలుసుకుని సాగు చేయడం ఉత్తమం.



మాధవి



నీరు కడుతున్న రైతు

చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
140	170

భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735	కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
పెద్దపల్లి టౌన్ : 9494494498	ఎలిగేడు : 97053 46657
పెద్దపల్లి అర్బన్ : 9393746070	జూలపల్లి : 94419 25698
పెద్దపల్లి రూరల్ : 97053 46653	ఓదెల : 9963 557644
సుల్తానాబాద్ : 9949627020	ధర్మారం : 9705346606
గర్రెపల్లి : 9494722433	



పెద్దపల్లి: హరితహారం కోసం తెప్పించిన వేలాది మొక్కలు వాడి పోయి ఎక్కడ చూసిన కాలి వరుకు సంచులే దర్శనమిస్తున్నాయి. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం వెనుక కుప్పలు కుప్పలుగా పడి ఉండడం చూసి హరిత ప్రియులు ఆవేదన చెందుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

హెచ్‌డీఎస్ నిధులు హాంఫట్.?

సుల్తానాబాద్: ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన హెచ్‌డీఎస్ నిధులు ఏమయ్యాయని అధికారుల్లో గుసగుసలు ప్రారంభమయ్యాయి. మార్చిలో సివిల్ ఆసుపత్రులకు రూ.2లక్షల 50వేలు, పీహెచ్‌సీలకు రూ.లక్ష నిధులను కేటాయించింది. ఈ నిధులను మైనర్ రిపేర్లతో పాటు కలర్స్, గార్డెన్ ఏర్పాటుకు సద్వినియోగం చేసుకోవాలని ఉత్తర్వులో పేర్కొంది. అయినప్పటికీ ఆసుపత్రిలో రంగులు వేయకుండా, రిపేర్లు చేయకుండా డబ్బులు ఏమైనట్లు అని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.

- ఇప్పటికే ముగ్గురి సస్పెన్షన్
- ఆడిట్ చేస్తే ఇంకెంతమందిపై వేటో?


ఆసుపత్రి భవనం

2017 ఫిబ్రవరిలో వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ జిల్లా సందర్శనకు వచ్చి, ఆసుపత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించారు. అయితే ఆ నిధులు దుర్వినియోగమైనట్లు ఆరోపణలు వ స్తున్న నేపథ్యంలో చర్చనీయాంశమైంది.

లెక్కతేలని రూ.2.50లక్షలు

ఆసుపత్రికి హెచ్‌డీసీ, షాపింగ్ కాంప్లెక్స్, జీతాలు, జెఎస్‌కె అకౌంట్లు విడివిడిగా ఉంటాయి. ఏడాదికి రెండు సార్లు రూ.2 లక్షల 50వేల చొప్పున హెచ్‌డీఎస్ ఖాతాలో జమ అవుతాయి. జీతాలు మినహా మిగతా అకౌంట్లలో సుమారు రూ.8లక్షల నుంచి రూ.10 లక్షల వరకు అవకతవకలు జరిగినట్లు తెలుస్తుంది. దీనిపై జిల్లా అకౌంట్స్ అధికారితో ప్రత్యేక విచారణ చేస్తే డీడీవో వసంతరావు కంటే ముందు ఉన్న ఉద్యోగులకు సైతం సస్పెన్షన్ వేటు తప్పక పోవచ్చని చర్చించుకుంటున్నాయి.

3న ప్రత్యేక సమావేశం

ఈ నెల 3న ప్రత్యేక సమావేశం ఎమ్మెల్యే అధ్యక్షతన జరగనుంది. ప్రధాన ఎజెండా నిధుల దుర్వినియోగంతో పాటు అనుమతులు లేకుండా రంగులు వేయకుండానే నిధులను డ్రా చేసిన విషయంపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తే అవకాశం ఉంది. ఆ నిధులు డ్రా చేసిన ఉద్యోగి ఎవరో తెలవడంతో పాటు వేటుకు కమిటీ సిఫారసు చేసే అవకాశం ఉంది.

ఎమ్మెల్యే తేల్చిన అవినీతి భాగోతం

డిసెంబర్ 22న పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి విచారణ జరిపిన సమయంలో షాపింగ్ కాంప్లెక్స్ అద్దె రూ.4లక్షలు దుర్వినియోగమైనట్లు వెలుగులోకి రావడంతో ఆస్పత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. డీడీవోగా పని చేసిన డాక్టర్ వసంత్‌రావుతో పాటు జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, అటెండర్ శేఖర్‌ను ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆసుపత్రి షాపింగ్ కాంప్లెక్స్ 16 గదులకు ఏడాది కిరాయిలు రూ.4లక్షలు రాగా వాటిని ఉన్నతాధికారులు, చైర్మన్ అనుమతి లేకుండానే వాటిని డ్రా చేసి వాడుకున్నారని ఎమ్మెల్యే నిర్ధారణకు రావడంతో విచారణ చేసి ముగ్గురిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. హెచ్‌డీఎస్ సొసైటీకి వచ్చిన నిధులు దేనికి వినియోగించారో ఆధారాలు లేకపోవడంతో పాటు. డీఎంహెచ్‌వో ఖాతాలో జమ కాకపోవడంతో అనుమానం వ్యక్తమవుతోంది. అప్పుడు డీడీవోగా పని చేసిన డాక్టర్‌పైనే పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

విచారణ చేయాలి



రంగులు, రిపేర్ల కోసం వచ్చిన నిధులపై విచారణ చేయాలి. మార్చిలో రూ.2.50లక్షలు హెచ్‌డీసీ ఖాతాలో జమ చేసింది. ఎలాంటి అనుమతులు పొందకుండా, రిపేర్లు జరగకుండా నిధులు మాత్రం ఖాతాలో లేకపోవడం అప్పుడు డీడీవోపై విచారణ చేస్తే అవినీతి వెలుగులోకి వస్తుంది.

\- ఊట్ల రమ, హెచ్‌డీసీ సభ్యురాలు, జెడ్పీటీసీ

ఆధారాలు సేకరిస్తున్నాం



ఖాతాలో నుంచి డబ్బులు డ్రా చేసినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చాం. రికార్డులు లేకపోవడంతో పాటు, పనులు జరిగిన ఆనవాళ్లు కనబడటం లేదు. ఎస్‌టీవో నుంచి ఆధారాలు సేకరించాలని జూనియర్ అసిస్టెంట్‌ను ఆదేశించాం. తప్పుచేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు.

\- ప్రమోద్‌కుమార్, జిల్లా వైద్యాధికారి, పెద్దపల్లి

న్యూస్ బాక్స్

ఓరియంటేషన్ శిక్షణకు పందిల్ల సర్పంచ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామానికి చెందిన సర్పంచ్ అటికం శంకర్‌గౌడ్ ఈనెల 3న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ శిక్షణ తరగతులకు ఎంపికయ్యాడు. గ్రామంలో వంద శాతం ఇంకుడు గుంతలు, స్వచ్ఛభారత్, హరితహారం, విద్య, వైద్యం, తాగునీరు సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పనలో సత్ఫలితాలు సాధించి ఉత్తమ సర్పంచ్‌గా కలెక్టరు నుంచి అవార్డు తీసుకున్నాడు. అనంతరం భారత ప్రధాన మంత్రి మోదీ సమావేశానికి వెళ్లి వచ్చారు. ఈనేథ్యంలో గ్రామంలో మరింత అభివృద్ధి సాధించేందుకు శంకర్ గౌడ్‌ను ఐపార్డ్ శిక్షణలో పాల్గొనడానికి హైదరాబాద్ రావలసిందిగా ప్రభుత్వం లేఖ రాసింది. ఓరియంటేషన్‌కు వెళ్తున్న ఆయనను గ్రామస్తులు అభినందించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

సుల్తానాబాద్: మండల కేంద్రంలో సోమవారం పేద పద్మశాలి కుటుంబాలకు చలికాలం కావడంతో దుప్పట్లను స్థానిక పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేశ్ పంపిణీ చేశారు. పేదలకు అండగా నిలుస్తామని అన్నారు. పద్మశాలీలు ఐక్యంగా నిలిచి సామాజిక, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని కోరారు. పద్మశాలి యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు పెగడ చందు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఆడెపు అంబదాస్, ఉపాధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్, బొల్లి నగేశ్, పాల్గొన్నారు.

ఘనంగా మహార్ సైన్యం విజయోత్సవ దినం

జూలపల్లి(పెద్దపల్లి): పీష్వా బ్రాహ్మణ సైన్యంపై మహార్ సైన్యం విజయోత్సవం దినం సోమవారం మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లల కనకరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సైనికుల స్థూప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, దళిత రత్న నల్లల కనకరాజు, మాల సంఘ నాయకులు గొడిశెల నర్సయ్య, శంకరయ్య, అంజయ్య, మల్లయ్య, వెంకటమ్మ, సుగుణ పాల్గొన్నారు.

అరుణ్‌సాగర్ అవార్డు గ్రహీతకు సన్మానం

పెద్దపల్లిటౌన్: సీనియర్ పాత్రికేయులు కట్టా నరేంద్రచారికి అరుణ్‌సాగర్ అవార్డు ప్రకటించడంతో సోమవారం స్థానిక మనసు స్వచ్ఛంద సంస్థ సభ్యులు సన్మానించారు. పాత్రికేయ వృత్తి విలువలను కాపాడుతున్న ఆయనకు


అవార్డు గ్రహీత నరేంద్రాచారిని సన్మానిస్తున్న నాయకులు

గీతామందిర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన భూతగడ్డ సంపత్‌ను నాయకులు సత్కరించారు. ఎంపీపీ సారయ్యగౌడ్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, పోతని పురుషోత్తం, చంద్రగిరి రవి, పరమేశ్వర్, సయ్యద్ మస్రత్, ఈర్ల సురేందర్, తాడూరి శ్రీమన్నారాయణ, రామ్మూర్తి, సతీష్, శరత్‌బాబు, సంతోష్, భాషా, పూజారి శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

సెంట్రల్ లైటింగ్ పనిచేయడం లేదు



శాంతినగర్ నుంచి అయ్యప్పస్వామి ఆలయం వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ అస్తవ్యస్థంగా మారింది. స్తంభాలపై ఉన్న లైట్లు రాత్రి వేళల్లో వెలగటం లేదు.

\- బండి అనిల్, పెద్దపల్లి

నేడు ప్రైవేట్ ఆస్పత్రుల బంద్

కరీంనగర్‌హెల్త్: జిల్లాలో ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు మంగళవారం బంద్ నిర్వహిస్తున్నారు. ఆసుపత్రులు, వైద్యుల సేవలకు మేలు కలిగే విధంగా ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రద్దు చేసి కేంద్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేస్తోంది. మంగళవారం పార్లమెంట్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఎంసీఐకి వ్యతిరేకంగా తీసుకవస్తున్న బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆసుపత్రుల బంద్ నిర్వహించాలని ఐఎంఏ సంఘం పిలుపునిచ్చింది. ఎంసీఐలో సభ్యులుగా ఉన్న వైద్యులు కార్యవర్గంలో ఎన్నికల ద్వారా ఎన్నుకునేవారు. ఎన్ఎంసీలో ఎన్నిక సభ్యులు కాకుండా కేంద్ర ప్రభుత్వం ఐఏఎస్, చార్టెడ్ అకౌంటెంట్, న్యాయవాదులను ఈ కమిటీలో నామినేటెడ్ చేస్తుంది. ఆయుర్వేదిక్, యునాని, హోమియో వంటి కోర్సులు చేసినవారు అల్లోపతి వైద్యం చేయవచ్చని ఈ బిల్లు ప్రవేశ పెడుతుంది. దేశంలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన వైద్యులకు తిరిగి ఎగ్జిట్ పరీక్ష పెట్టాలని యోచిస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ వైద్యులు బంద్ నిర్వహిస్తున్నారు. విజయవంతం చేయాలని, ప్రజలు సహకరించాలని ఐఎంఏ కరీంనగర్ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరెడ్డి కోరారు. మంగళవారం ఉదయం 6నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ బంద్‌కు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నగేష్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

గణతంత్ర వేడుకలకు ఎంపికైన సాయికుమార్


పిడుగు సాయికుమార్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లికి చెందిన పిడుగు సాయికుమార్ ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు ఎంపికయ్యారు. దేశ సరిహద్దుల్లో సైనికుడిగా విధులు నిర్వర్తిస్తున్న సాయికుమార్‌కు దేశ, విదేశీ ప్రముఖులు హాజరయ్యే గణతంత్ర వేడుకల్లో జరిగే పరేడ్‌లో పాల్గొనే అరుదైన అవకాశం లభించింది.

ప్రజల కళ్లలో నీళ్లు రాకుండా చూస్తాం

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

మంథని: ఆకలి కేకలు లేని ఆకుపచ్చ తెలంగాణకు కరీంనగర్ కేంద్ర బిందువు కాబోతుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం మంథనిలోని ఆర్టీసీ బస్టాండు ఎదుట ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుడు గుండా నాగరాజు విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అనేక మంది యువ కిశోరాలు, ఉద్యమకారులు చనిపోయారన్నారు. మంథనిలాంటి ప్రాంతంలో ఉద్యమాన్ని బతికించిన గొప్ప ఉద్యమకారుడని కొనియాడారు. సీఎం కేసీఆర్ ఇక్కడికి వచ్చి వెళ్లిన తర్వాత తెలంగాణ నినాదాలు చేస్తూ ఆత్మత్యాగం చేసుకున్నారన్నారు. కాగా నాగరాజు తల్లి లక్ష్మి విగ్రహావిష్కరణ సందర్భంగా కన్నీరుమున్నీరు కాగా మంత్రి, ఎమ్మెల్యే ఓదార్చారు. సర్పంచ్ పుట్ట శైలజ, ఎంపీపీ ఏగోళపు కమల, జెడ్పీటీసీ మూల సరోజన, ఆర్య వైశ్య సంఘం నాయకులు తాటిపెల్లి రాజన్న, ఇల్లందుల కిషోర్‌తో పాల్గొన్నారు.


నాగరాజు విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి రాజేందర్

ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తాం

రామగిరి(సెంటినరీకాలనీ): ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చడం జరుగుతుందని మంత్రి ఈగల రాజేందర్ అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయితీ పరిధిలోని లొంకకేసారం గ్రామంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు తలపెట్టిన మన ఊరు–మన ఎమ్మెల్యే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు మన ఊరు–మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎవరికి ఏ కష్టమొచ్చినా భాగంపంచుకోవడం జరుగుతుందన్నారు. జెడ్పీటీసీ మేకల సంపత్‌యాదవ్, ఎంపీపీ ఇనగంటి ప్రేమలత, స్థానిక సర్పంచ్ రేండ్ల అశోక్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్, గ్రామ అధ్యక్షుడు కొట్టె రమేష్‌లతో గ్రామస్తులు పాల్గొన్నారు.

47 మంది హెడ్‌కానిస్టేబుళ్లకు పదోన్నతి

జగిత్యాల క్రైం/కరీంనగర్ క్రైం: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హెడ్‌కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న 47 మందికి ఏఎస్సైలుగా పదోన్నతులు కల్పిస్తూ సోమవారం కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా జగిత్యాల జిల్లాకు చెందిన ఆరుగురు హెడ్‌కానిస్టేబుళ్లు ఎస్.నర్సింగారావు, అబ్దుల్ కలీం, పి.రవిందర్‌రెడ్డి, టి.సత్యనారాయణ, ఎం.ప్రభాకర్‌రెడ్డి, పి.లక్ష్మీనారాయణలకు పదోన్నతి లభించాయి. త్వరలో వీరికి ఏఎస్సైగా పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

సందిబోయిని శ్రీనివాస్ (కేశవపట్నం), ఎస్.విజయ్‌కుమార్ (కరీంనగర్), రెక్కం రవీందర్ (పెద్దపల్లి), ఎన్.తుక్కయ్య (సిరిసిల్ల), ఎండి.అబ్జల్‌ఖాన్ (పెద్దపల్లి), వీరస్వామి (పెద్దపల్లి), ఖాజా జమీలోద్దీన్ (సిరిసిల్ల), ఖాజా మొహినోద్దీన్ (సిరిసిల్ల), ఎల్.మణెమ్మ (సిద్దిపేట), రాణిబట్ల సదాశివ (ఏసీబీ, పెద్దపల్లి), బొల్లం మల్లయ్య (డబ్ల్యూపీఎస్, కరీంనగర్), బురికి కొమురయ్య (జమ్మికుంట), గడ్డం వీరయ్య (సిరిసిల్ల), ఎం.కిషన్ (పెద్దపల్లి), మహ్మద్ జహీర్ (కరీంనగర్2), కోటె దామోదర్‌రావు (కరీంనగర్3), ఖాజా జమీలోద్దీన్ (డబ్ల్యూపీఎస్, కరీంనగర్), ఎండి.అబ్దుల్ బక్రి (సిద్దిపేట), ఎన్.సత్యనారాయణరావు (పెద్దపల్లి), మురారి యాదగిరి (డబ్ల్యూపీఎస్, కరీంనగర్), వీరతిరుపతి (కొత్తపల్లి), ఎండి.నిజామోద్దీన్ (సిరిసిల్ల), ఎండి.అబ్దుల్ రజాక్ (కరీంనగర్–2), ఏటూరి రమేష్ (పెద్దపల్లి), దర్శనాల స్వామి (పెద్దపల్లి), మాకాల లక్ష్మయ్య (కరీంనగర్ రూరల్), ఆట అంజయ్య (పెద్దపల్లి), మాలోతు రాందాస్ (కరీంనగర్–2), పి.సదానందం (పెద్దపల్లి), మొగిలి మల్లేశం (మానకొండూర్), సాహిద్ పాషా (సిరిసిల్ల), బదిగం మధురిమ (సీఎస్‌బీ కరీంనగర్), పల్లి ఉమారాణి (డబ్ల్యూపీఎస్, కరీంనగర్), వి.రామలక్ష్మి (పెద్దపల్లి), సంటి ప్రమీల (సిరిసిల్ల), ఖాజా ఫయాజోద్దీన్ (కేశవపట్నం), వేదుల రాజయ్య (పెద్దపల్లి), పి.మనోహర్ (కరీంనగర్ రూరల్), ఎం.రాంచంద్రం (సిరిసిల్ల), మహ్మద్ అజీజ్ (కరీంనగర్ ట్రాఫిక్), కాసర్ల హన్మంతు (సీసీఆర్బీ కరీంనగర్)లకు పదోన్నతులు లభించాయి.

మాయమాటలతో మోసం చేస్తున్న కేసీఆర్

- అన్నదాతలపై సర్కార్ కపటప్రేమ
- రైతాంగసమస్యలపై పోరాడతాం
- కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: అరచేతిలో స్వర్గం చూపించేలా సాధ్యం కాని హామీలను గుప్పిస్తూ, మాయామాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నాడని బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేస్తానని ప్రకటించిన ముఖ్యమంత్రి ఖరీఫ్ సీజన్‌లో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు ముందుకు రాలేదన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అటల్ ఫసల్ భీమా యోజన అమలు చేయకపోవడం పాలకుల తీరుకు నిదర్శనమన్నారు.

చివరి భూములకు నీరివ్వాలి..

ఎస్సారెస్పీ కాలువలద్వారా వచ్చే నీటిపై ఆశలు పెట్టుకుని పంటలు సాగుచేసే చివరి భూముల రైతులకు నీరందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి అన్నారు. మూడురోజులే నీరు ఇచ్చేలా అధికారులు నిర్ణయించడాన్ని ప్రశ్నించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కాశిపేట లింగయ్య మాట్లాడుతూ...కౌలురైతులను గుర్తించి అధీకృత సాగుదారుల చట్టం2011 ప్రకారం గుర్తింపు కార్డులిచ్చి రాయితీలు, సబ్సిడీలు ఇతర ప్రయోజనాలు అందేలా చూడాలన్నారు. నాయకులు రాజేశ్వర్‌రావు, పిన్నింటిరాజు, పల్లెని దానందం, పర్ష సమ్మయ్య, గనెబోయిన రాజేందర్, రవీందర్‌రెడ్డి, కుంట రాజేశ్వర్‌రెడ్డి, రమేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైం: తెలంగాణ పోలీస్ యాప్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి సోమవారం రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు, పలువురు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యాప్ వినియోగించే విధానంపై పలు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన పోలీస్ అధికారులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రేంజ్ డీఐజీ ప్రమోద్‌కుమార్, సీపీ కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు విజయకుమార్, ఎస్‌బీఐ సంతోష్‌కుమార్, ఆర్ఐలు జానీమియా, ఐటీకోర్ టీం ఇన్‌చార్జి ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.


డీజీపీతో మాట్లాడుతున్న డీఐజీ, సీపీ

విరాళం

నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం శివ థియేటర్ యజమానులు తోవిటి శంకరయ్య, చైతన్య రూ. 75 వేలు, కేఎంఆర్ బేకరీ యాజమాని కృష్ణమోహన్ రూ. 30 వేలు సీపీ కమలాసన్ రెడ్డికి అందజేశారు.

పెగడపల్లివాసికి ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకం


శ్రీనివాస్‌రావు

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): ముఖ్యమంత్రి సర్వోన్నత సేవా పతకానికి పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లికి యెరబాటి శ్రీనివాస్‌రావు ఎంపికయ్యారు. పతకంతో పాటు ఐదు లక్షల నగదు అవార్డును రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో సీఎం చేతుల మీదుగా అందుకోనున్నారు. ఆయన సామాజిక సేవల్లోనూ ముందుంటాడు. తన స్వగ్రామంలో రూ. 4లక్షలతో రక్షిత మంచినీటి పథకం, రూ. నాలుగున్న లక్షలతో సిసి కెమెరాలు అందించి సామాజిక స్పృహను చాటుకున్నారు. అవార్డుకు ఎంపికై కావడంపట్ల ఎంపిపి సారయ్య గౌడ్, జెడ్పీటీసీ లంక సదయ్య, సర్పంచు గొడ్డు లక్ష్మీ రాజకొమురయ్య, ఎంపీటీసీ లలిత రాంచంద్రం, మాజీ సర్పంచు మల్లారెడ్డి, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..

ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

❖ నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.

❖ 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.

❖ 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.

❖ ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.

❖ 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



> *శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.*



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతో పాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనులకు కిలోకు రూ.140

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.



ఉత్తమ రైతు అనంతస్వామిని సన్మానిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి

దిగుబడుల్లో దిట్ట

సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం • పెట్టుబడి తక్కువ • కొత్త విత్తనాలతో ప్రయోగం

ఒకే జిల్లా నుంచి ఐదుగురు ఉత్తమ రైతులు • మంత్రుల చేతులమీదుగా సత్కారం

జగిత్యాల అగ్రికల్చర్: రైతులందరూ వ్యవసాయం చేస్తారు.. అధిక దిగుబడి మాత్రం కొందరికే సాధ్యం. వరి పంట పండించడమే కాదు, దిగుబడి సాధించడంలోనూ కొందరిది అందెవేసిన చేయి. మరికొందరు రైతులు పైసా ఖర్చు చేయకుండా జీరో బేస్‌డ్ బడ్జెట్ ద్వారా ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ దిగుబడి తీయడంలో దిట్ట. వినూత్నంగా వ్యవసాయం చేస్తూ రాష్ట్ర స్థాయిలో జగిత్యాల జిల్లాకు చెందిన ఐదుగురు ఉత్తమ రైతులుగా ఎంపికయ్యారు. వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చేతులమీదుగా సత్కారం అందుకున్న ఉత్తమ రైతులపై ప్రత్యేక కథనం.



సన్న రకం వరి సాగులో 'పిడుగు'

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన పిడుగు సందయ్య ఏటా సన్న రకం వరి సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నాడు. సాధారణంగా రైతులు ఎకరాకు 20 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధిస్తే సందయ్య మాత్రం 39 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించడం విశేషం. బీపీటీ–5204 రకాన్ని సాగు చేయడంలో ఈయన దిట్ట. పురుగులు, తెగుళ్ల రాకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుతుంటాడు. వరి పంటనే కాకుండా పసుపు పంట సాగు చేస్తుంటాడు.



అన్నీ సేంద్రియ పద్ధతుల్లోనే..

బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన మ్యాడ జనార్దన్ అన్ని పంటలు సేంద్రియ పద్ధతుల్లోనే సాగు చేస్తుంటాడు. వరితోపాటు పసుపు, మిర్చి, కూరగాయలు సాగుచేస్తున్నాడు. ఆవు మూత్రం, పేడతో జీవామృతం, ఘనామృతం పంటలకు అందిస్తుంటాడు. వరి పంటలో ఎలాంటి ఎరువులు వేయకుండా ఎకరాకు కనీసం 35 క్వింటాళ్ల దిగుబడి తీయడం గమనార్హం. అన్ని రకాల పంటలు ఈయన తోటలో దర్శనమిస్తుంటాయి. మిశ్రమ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు.



'మిట్టపల్లి' ప్రకృతి వ్యవసాయం...

బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి రాములు వరి, మామిడి పంటలు సాగు చేస్తాడు. ఐదేళ్లుగా వరి పంటకు ఒక్క బస్తా కూడా రసాయన ఎరువు వేయలేదు. కేవలం ఆవు మూత్రం, పేడతో పంటల సాగులో అద్భుతాలు సృష్టిస్తున్నాడు. ఈయన పొలాన్ని శిక్షణ ఐఏఎస్‌ల బృందం సందర్శించి తోటలోని మట్టిని ముద్దాడటం విశేషం. మామిడి తోటను మూడేళ్లుగా ఏనాడూ దున్నింది లేదు. అయినా తోటి రైతుల కంటే అధిక దిగుబడి, ఆదాయం పొందుతున్నాడు. వరి పొలంలో సన్న రకం వడ్లు సాగు చేసి వాటిని బియ్యంగా మర ఆడించి వినియోగదారులకు అమ్ముతున్నాడు.

కొత్తరకం విత్తనాలతో ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి

జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెల్మ మాధవరెడ్డి పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు తయారు చేసిన జేజీఎల్–24423 వరి రకాన్ని సాగు చేసి ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి సాధించాడు. ఎక్కడ ఏ కొత్త రకం దొరికినా తన పొలంలో సాగు చేస్తుంటాడు. వరిలో అన్ని రకాల యాజమాన్య పద్ధతులు పాటించడంలో దిట్ట. వరి పంటనే కాకుండా వాణిజ్య పంట పసుపు, వేసవిలో టమాటా సాగు చేస్తూ మంది దిగుబడి సాధిస్తున్నాడు. తాను సాగు చేసిన వరి విత్తనాలను ఇతర జిల్లాల నుంచి రైతులు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇటీవల మాధవరెడ్డిని సన్మానించారు.



వరి సాగులో రారాజు

రాయికల్ మండలం ఇటిక్యాలకు చెందిన అనంతస్వామి వరి సాగులో రారాజు. పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగిస్తూ అధిక దిగుబడి సాధిస్తున్నాడు. వరి నారు నుంచి పంట కోసే వరకు అన్ని రకాల యజమాన్య పద్ధతులు పాటిస్తుంటాడు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి తీస్తుంటాడు. చిన్న వయసులో అనుభవమున్న రైతుల కంటే కూడా అధికంగా దిగుబడి సాధిస్తూ తోటి రైతులతోపాటు వ్యవసాయాధికారులను ఆకర్షించడం విశేషం.



రైతులను ప్రోత్సహించాలని..

రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అత్యధిక దిగుబడులను తీసిన రైతులను రాష్ట్ర స్థాయిలో మంత్రులు సన్మానించడం జరిగింది. దీనివల్ల ఇతర రైతుల్లో పోటీ పెరిగి మరింతమంది రైతులు అధిక దిగుబడులు తీసే అవకాశం ఉంది. వరి పంటలో ఇతర జిల్లాలోని రాని దిగుబడులు జగిత్యాల జిల్లా రైతులు సాధించారు. – డి.రాజేశ్వర్, ఏడీఏ, జగిత్యాల





వేములవాడ/కొండగట్టు/ధర్మపు



రామగుండం కమిషనరేట్‌లో కేక్



సిరిసిల్లలో శుభాకాంక్షలు చెబుతున్న చిన్నారులు



పీ న్యూ ఇయర్







మంథనిలో కేక్ కట్‌చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్



కరీంనగర్‌లో యువత కేరింత..



గురుకుల పాఠశాలలో ఎదుట ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

ర/సప్తగిరికాలనీ(కరీంనగర్)/సిరిసిల్లకల్చరల్/పెద్దపల్లిటౌన్/ఓదెల: కొత్త సంవత్సరం ప్రారంభమైంది. కొత్త ఆశలు, కొంగొత్త ఆశయాలతో ఉమ్మడి జిల్లా ప్రజలు 2018 ప్రారంభాన్ని ారం అర్ధరాత్రి 2017కు ఘనంగా వీడ్కోలు చెప్పి కొత్త ఉత్సాహంలో న్యూ ఇయర్‌కు వెల్‌కం చెప్పారు. ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. కేక్‌లు కట్‌చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా ముఖ ఆలయాలన్నీ సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునుంచే భక్తులు దైవ దర్శనం కోసం క్యూ కట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా వేములవాడ, ధర్మపురి, మామిడి తోరణాలు, పూల మాలలతో అలంకరించారు. రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీనృసింహస్వామి, ఆంజనేయస్వామి, మల్లికార్జునస్వామివారలకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. మతి ఇచ్చారు. తమ ఇష్టదేవుళ్లకు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఏడాదంతా ఆనందంగా గడాలని మొక్కుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ్నభేద తేడా లేకుండా అందరూ బంధుమిత్రులు, ఆత్మీయులను కలిశారు. స్వీట్లు, పూలు, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదిలో ఆశలు, ఆకాంక్షలు ంచాలని ఆకాంక్షించారు. కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు కేక్ కట్ చేశారు.





కట్‌చేస్తున్న సీపీ దుగ్గల్, కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఎమ్మెల్సీ నారదాసు..



కరీంనగర్‌లో నృత్యం చేస్తున్న యువతులు



ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న యువతులు



ొండగట్టులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొడిగె శోభ దంపతులు





జగిత్యాల కలెక్టర్ శరత్‌ను సత్కరిస్తున్న ఆలయ ఏఈవో, ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకులు



సిరిసిల్ల సాయిబాబా ఆలయంలో..





కొండగట్టు అంజన్న ఆలయంలో రద్దీ



ఓదెల మల్లన్న ఆలయంలో వేసిన పెద్దపట్నం



పెద్దపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ..

పెద్దపల్లి | మంగళవారం | జనవరి | 2 | 2018 సాక్షి

బొగ్గు గనులపై నూతన సంవత్సర వేడుకలు



కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు తినిపిస్తున్న ఆర్జీ–2 జీఎం



ఆర్జీ–1: జీఎం కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న జీఎం విజయ్‌పాల్‌రెడ్డి, సీఐ జి.కృష్ణ

గోదావరిఖని(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం ఏరియా–1 పరిధిలోని గనులు, ఓసీపీలు, డిపార్ట్‌మెంట్లపై నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ–1 జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్, మేడిపల్లి ఓసీపీ సైట్ ఆఫీస్‌లో వేర్వేరుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ–1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర సింగరేణి క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఆరోగ్యసిరి పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులను అందజేశారు. జీఎం మాట్లాడుతూ తొమ్మిది నెలలుగా ఉత్పత్తి లక్ష్యాలు సాధించినందుకు మేడిపల్లి ఓసీపీ ఉద్యోగులందరికి అభినందనలు తెలిపారు. ఇకముందు ఇదే స్ఫూర్తితో పనిచేసి ఉత్పత్తి, సేఫ్టీ, నాణ్యతా లక్ష్యాలను సాధించాలని సూచించారు. కాగా గోదావరిఖని వన్‌టౌన్ సీఐ జి.కృష్ణ, ఇటీవల సీఐలుగా పదోన్నతి పొందిన శ్రీనివాసరావు, మహేందర్, రమేష్‌బాబు తదితరులు ఆర్జీ–1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఎస్‌ఓటు జీఎం ఎం.త్యాగరాజు, బి.హన్మంతరావు, నవీన్, ప్రసాద్, గంగాధర్, మేడిపల్లి ఓసీపీ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.నరేందర్, ప్రాజెక్టు ఇంజినీర్ కె.యాదయ్య, మేనేజర్ గోవిందరావు, సేఫ్టీ ఆఫీసర్ తిరుపతి, సర్వే ఆఫీసర్ రాఘవేందర్‌రావు, వెల్ఫేర్ ఆఫీసర్ విజయ సందీప్, గని అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులు పాల్గొన్నారు. అలాగే జీడీకే 7 ఎల్‌ఈపీ గనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఆర్జీ–2 జీఎం ఎం.విజయబాబు హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సింగరేణి ఆశించిన ఉత్పత్తి సాధించి కార్మికులు సుఖసంతోషాలతో సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం ఎస్‌ఎల్‌యూ ప్రమోషన్ పత్రాలు కార్మికులకు అంజేశారు. ఆర్జీ–2 ఎస్‌ఓటూ జీఎం కె.రవీంర్, ఏజెంట్ కరుణాకర్, మేనేజర్ వేదాద్రి నర్సింహారావు, ఎస్‌ఓ రాజేందర్‌రెడ్డి, వంశీధర్, రామకృష్ణ, పెంచలయ్య, నాయకులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరా లక్ష్యం

- తగినంత బొగ్గు సరఫరా చేయాలి
- సింగరేణీయులకు సీఎండీ పిలుపు



ఎన్. శ్రీధర్, సింగరేణి సీఎండీ

గోదావరిఖని(రామగుండం): వ్యవసాయానికి, పరిశ్రమలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును అందించేందుకు సింగరేణి సంస్థ సిద్ధంగా ఉందని సీఎండీ ఎన్. శ్రీధర్ అన్నారు. సింగరేణీయులంతా మరింతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గడిచిన ఏడాది కంటే బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో సంస్థ ప్రగతి సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. 2017 డిసెంబర్ నాటికి సంస్థ తొమ్మిది శాతం వృద్ధితో 467 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసిందని, 28 శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించిందన్నారు. డిసెంబర్ నెలతో ముగిసే తొమ్మిది నెలల కాలానికి బొగ్గు రవాణా, ఓబీ తొలగింపు లక్ష్యాలను సాధించి కంపెనీ వార్షిక లక్ష్యాల సాధన దిశగా పరుగులు పెడుతోంది. మొదటి తొమ్మిది నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461 లక్షల టన్నులు కాగా, 101 శాతంతో 467 లక్షల టన్నుల రవాణా జరిపింది. ఇదే కాలానికి ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యం 257.60 మిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా 110 శాతం వృద్ధితో 282.98 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించింది. డిసెంబర్ 27నాటికి సరికొత్త రికార్డుగా 2 లక్షల 12వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2 లక్షల 16వేల టన్నుల రవాణా జరిపింది.

తగినంత బొగ్గు సరఫరా చేయాలి...

ఇదే ఒరవడితో మిగిలిన 90 రోజుల కాలంలో రోజుకు 2.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.14 లక్షల టన్నుల రవాణా జరపాలని సీఎండీ సింగరేణీయులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా ప్రకటించిన నేపథ్యంలో సింగరేణీతో బొగ్గు సరఫరా ఒప్పందం గల అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు, ఇతర పరిశ్రమలకు ఏమాత్రం బొగ్గు కొరత రాకుండా శ్రమించాలని కోరారు.

ఆర్జీ–3లో 120 శాతం బొగ్గు ఉత్పత్తి

- జీఎం రాజేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న జీఎం రాజేందర్‌రెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–3 పరిధిలో ఈఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 120 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు రాజేందర్‌రెడ్డి తెలిపారు. సెంటినరీకాలనీ రామగిరి గెస్ట్‌హౌస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2017–18 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ చివరినాటికి 45.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 54.91 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి నిర్దేశిత లక్ష్యాలకు మించి 120శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. ఏరియాలోని ఓసీపీ–1 ప్రాజెక్టు 110శాతం, ఓసీపీ–2 150శాతం సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే డిసెంబర్ నెలలో 6.70 లక్షల టన్నుల లక్ష్యానికిగాను 6.36 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన నిర్దేశిత లక్ష్యాల్లో 95 శాతం సాధించినట్లు పేర్కొన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతిఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇటీవల కాలంలో సింగరేణి కార్మికుల్లో సహజ మరణాలు పెరిగిన నేపథ్యంలో ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏపీఏ జీఎం వీరారెడ్డి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు 19 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. కొన్ని సాంకేతిక సమస్యల మూలంగా అనుకున్న స్థాయిలో బొగ్గు ఉత్పత్తి తీయలేకపోయినట్లు వివరించారు. సమావేశంలో అధికారులు ప్రాజెక్టు అధికారులు శ్రీనివాస్‌రావు, వీరస్వామి, ఏఎస్‌వో వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మజ్దూర్ యూనియన్ ధర్నా



ధర్నా చేస్తున్న నాయకులు

రామగుండం: ఆలిండియా రైల్వేమెన్ ఫెడరేషన్, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా రన్నింగ్ స్టాఫ్ సమస్యల పరిష్కారానికి సోమవారం క్ర్యూ కంట్రోల్ బుకింగ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. బ్రాంచి చైర్మన్ రామారావు మాట్లాడుతూ ఏడవ వేతన సంఘ సిఫార్సులకు అనుగుణంగా రన్నింగ్ స్టాఫ్‌కు మైలేజీ చెల్లించాలని, సిగ్నల్ పాస్ట్ ఎట్ డేంజర్ (ఎస్‌పీఏడీ)పై పనిష్‌మెంట్ మార్చాలని, లోకోపైలట్స్, అసిస్టెంట్ లోకోపైలట్స్‌కు పనిముట్లు మోసుకెళ్లాలని జారీ చేసిన నిబంధనలను ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధనకు ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. మజ్దూర్ యూనియన్ సికింద్రాబాద్ డివిజన్ సహాయ కార్యదర్శి పిల్లల మర్రి రవీందర్, ప్రతినిధులు రామారావు, రామరాజు, మోజెస్, రవీందర్, స్వామి, ప్రహల్లాద్, వెంకోజీ, కోమల పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడికి అంత్యక్రియలు

- ఔదార్యాన్ని చాటుకున్న స్వచ్ఛంద సంస్థలు



అంతక్రియల్లో స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు

కోల్‌సిటీ(రామగుండం): గోదావరిఖనిలో మృతి చెందిన ఓ అనాథ వృద్ధునికి అమ్మ వృద్ధుల సేవా ఆశ్రమం, దీనబందు సంస్థల నిర్వాహకులు అంతక్రియలు నిర్వహించి ఔదార్యాన్ని చాటుకున్నారు. స్థానిక రమేష్‌నగర్‌కు చెందిన జంగదీర మల్లయ్య (78) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మల్లయ్యకు భార్య, పిల్లలు లేకపోవడంతో అనాథగా తల్లడిల్లుతున్న మల్లయ్యను, స్థానికులు స్పందించి స్థానిక గాంధీనగర్‌లోని అమ్మ వృద్ధుల ఆశ్రమంలో చేర్పించారని అంతక్రియలు నిర్వహించిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు తెలిపారు. చలి తీవ్రతకు మల్లమ్మ మరింత ఆరోగ్యం క్షీణించడంతో సోమవారం మృతి చెందాడు. అనాథగా మృతి చెందిన మల్లయ్యకు ఆశ్రమ నిర్వాహకురాలు భాగ్య, దీనబంధు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు రహ్మత్‌పాషా, దినేష్ స్పందించి స్థానిక గోదావరి సమీపంలోని హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. హరికృష్ణ, కిరణ్‌కుమార్, సందీప్, సంధ్య, వినయ్‌కుమార్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ ఎక్కి టీఆర్‌ఎస్ కార్యకర్త ఆందోళన

- పార్టీ, ఉద్యమం కోసం నష్టపోయానని ఆవేదన
- తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపణ
- నాయకుల జోక్యంతో ఆందోళన విరమణ




వాటర్ ట్యాంక్‌పై ఆందోళన చేస్తున్న నీలి నందు

కోల్‌సిటీ(రామగుండం): టీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా నష్టపోయిన తనకు సరైన గుర్తింపు ఇవ్వడం లేదని ఆరోపిస్తూ..సోమవారం గోదావరిఖనిలో నీలి నందు అనే కార్యకర్త వాటర్‌ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు, వన్‌టౌన్ పోలీసులు నచ్చజెప్పినప్పటికీ ఆందోళన విరమించలేదు. చివరికి టీఆర్‌ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ జోక్యం చేసుకొని సెల్‌ఫోన్‌లో మాట్లాడి కిందికి దింపించాడు. పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. బాధితుడు మాట్లాడుతూ.. టీఆర్‌ఎస్ పార్టీలోని విద్యార్థి విభాగంలో అనేక పదవుల్లో చురుకైన నాయకుడిగా సేవలందించినట్లు తెలిపాడు. తన చదువుతోపాటు ఆర్థికంగా, శారీరకంగా నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. గత్యంతరం లేక వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టినట్లు తెలిపాడు. పార్టీ నాయకులు, పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.


పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V


Countdown
Confetti
Midnight
Balloons

Celebration
Fireworks
January
Happy

New Year
Clock
Cheers
Goals

Party Poppers
Noisemaker
Resolution
Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





మన పెద్దపల్లి
సాక్షి పెద్దపల్లి
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



ఎంసీఏ
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30
హలో!
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

పని పెరిగింది.. వేతనం పెంచండి

పెద్దపల్లి: పనిభారం పెరిగిందని, శ్రమకు తగ్గ రీతిలో వేతనాలు పెంచాలని సోమవారం ఇక్కడికి వచ్చిన ఆర్థికమంత్రి ఈటల రాజేందర్‌ పారిశుద్ధ్య సిబ్బంది మొర పెట్టుకున్నారు. నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్‌ అయిన తర్వాత నగర పంచాయతీ వేతనాలు చెల్లిస్తున్నారని 25మంది కార్మికులు వారి సమస్యలను విన్నవించారు. తమకు రూ.7300 చెల్లిస్తున్నారని, మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం మరో రూ.వెయ్యి వేతనం పెంచాలని ఆదేశాలున్నప్పటికీ ఇక్కడ అమలు చేయడం లేదని ఆవేదన చెందారు. దీనికి స్పందించిన మంత్రి కార్మికులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యేను ఆదేశించారు.



మంత్రికి తమ సమస్యలు తెలుపుతున్న స్వీపర్లు

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యే నివాసంలో కేక్‌ కట్‌ చేస్తున్న పోలీస్‌ అధికారులు



మంత్రి ఈటలకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి: స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నివాసంలో సోమవారం పోలీస్‌ అధికారులతో కలిసి న్యూ ఇయర్‌ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసానికి వెళ్లిన ఏసీపీ హబీబ్‌ఖాన్, సీఐలు ఎడ్ల మహేశ్, అద్దూరి రాములు, ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రి ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో అనేక విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

క్యాలెండర్‌ ఆవిష్కరణ

సుల్తానాబాద్‌: మండల కేంద్రంలోని కేరళ మోడల్‌ హైస్కూల్‌ కరస్పాండెంట్‌ సిజ్జు ఎస్‌ నాయర్‌ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివారం నక్షత్ర శాల విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ గత ఏడాది పాఠశాలలో జరిగిన వివిధ కార్యక్రమాలతో కూడిన క్యాలెండర్‌ను విద్యార్థుల తల్లిదండ్రులకు అందివ్వనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

నియామకంపై హర్షం

సుల్తానాబాద్‌: రాష్ట్ర ఆర్థిక మండలి కమిషనర్, చైర్మన్‌గా గొడిశల రాజేశంగౌడ్‌ను నియమించిన సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి టీఆర్‌ఎస్‌ ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శి గడ్డం సత్యనారాయణగౌడ్‌ అభినందించారు. ప్రభుత్వం ఇప్పటికే గీత కార్మికులకు రూ.200 కోట్లు కేటాయించిందని, మండలానికి ఒకటి పరిశ్రమ ఏర్పాటు చేసి కల్లుతో కూడిన పదార్థాలు అమ్మకం జరిగేలా మార్కెట్‌ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని విన్నవించినట్లు చెప్పారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పారని ఆయన తెలిపారు.

అభాగ్యులకు అండ

- రూ.35వేల ఆర్థికసాయం

ఎలిగేడు: కిడ్నీలు పాడయిన భర్త, కాళ్లు చచ్చుబడిపోయిన కొడుకుకు సపర్యలు చేయలేక, కూలీ పనులకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాన్ని ఆదుకునేందుకు పలువురు ముందుకొచ్చారు. ఎలిగేడు మండలం ధూళికట్టకు చెందిన అట్టెపల్లి శంకరయ్యకు రెండు కిడ్నీలు పాడుకాగా, శంకరయ్య కొడుకు సంతోష్‌(27) రెండు కాళ్లు చచ్చుపడిపోయాయి. వీరి ఇబ్బందులపై డిసెంబర్‌ 27న 'సాక్షి'లో ప్రచురితమైన కథనానికి శంకరయ్య కూతురు మంజుల క్లాస్‌మేట్స్‌ స్పందించారు. ఎస్సెస్సీబ్యాచ్‌ విద్యార్థులు, హైదరాబాద్‌కు చెందిన మహేంద్ర, సత్యం ఫ్రెండ్స్‌ స్పందించి రూ.35వేల నగదు అందించారు. వారు మాట్లాడుతూ తమతో చదువుకున్న తోటి సోదరి తండ్రికి, తమ్ముడు సంతోష్‌కు ఇంతటి దుస్థితి రావడం శోచనీయమన్నారు. వీరిని ఆదుకునేందుకు దాతలు ముందుకురావాలని కోరారు.

Zone Guide

గాలికుంటు నివారణ టీకాలు

ఎలిగేడు: ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి సురేశ్‌కుమార్‌ తెలిపారు. పశువుల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు టీకాను తప్పక వేయించాలని కోరారు.

రెండో విడత భూప్రక్షాళన

ధర్మారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూ ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుంచి రెండో విడత గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌ సమ్మయ్య తెలిపారు. ఇందుకుగాను గతంలో మాదిరిగానే రెండు టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ నెల 2న కమ్మరిఖాన్‌పేట, నర్సింగాపూర్, పైడిచింతలపల్లి, కానంపెల్లి 3న పత్తిపాక, కొత్తూరు, బొట్లవనపర్తి, దొంగతుర్తి, 4న కటికెనపల్లి, ఖిలావనపర్తి, 5న మల్లాపూర్, చామనపల్లి, రచ్చపల్లి, సాయంపేట్, 6న బొమ్మారెడ్డిపల్లి, మేడారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజనం ప్రారంభం

జూలపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో చదువుతున్న ఇంటర్‌ విద్యార్థినీ, విద్యార్థులకు నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ పక్షాన మధ్యాహ్న భోజనం అందించే కార్యక్రమం మంగళవారం ప్రారంభించనున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ రఘువీర్‌సింగ్‌ తెలిపారు. కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాదరావు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఇంటర్వ్యూ



గుండోజు సత్తయ్య
అంశం : పారిశుధ్యం
ఎంపీడీవో, ఓదెల

ప్రశ్న: ఓదెల మండలంలో పారిశుధ్య పనుల నిర్వహణపై ఏం చర్యలు చేపడుతున్నారు?
జవాబు: మండలంలోని 17 గ్రామాల్లో కార్యదర్శుల సమన్వయంతో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నాం. ఆయా గ్రామస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నాం.

ప్రశ్న: అతిసార వ్యాధి ప్రబలకుండా ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: ఓదెల మండలంలోని మంచినీటి బావుల్లో అతిసార వ్యాధి ప్రబలకుండా బ్లీచింగ్‌ పౌడర్‌ను కలిపి మంచినీటిని సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న: అంటువ్యాధులు ప్రబలకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: ఆయా గ్రామాల్లో మురికినీటి గుంతలు లేకుండా చేస్తున్నాం. మురికికాలువలను ఎప్పటికప్పుడు పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేస్తున్నాం.

ప్రశ్న: మంచినీటి బావుల్లో నీరు కలుషితం కాకుండా ఏమి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: మంచినీటి బావుల చుట్టూ నీరు కలుషితం కాకుండా చుట్టు పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నాం. చెత్తచెదారం తొలగిస్తున్నాం. పరిశుభ్రంగా ఉండాలని సూచిస్తున్నాం. - ఓదెల

హెడ్‌కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి



ధర్మారం: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న మార్కొండ కిషన్‌కు ఏఎస్సైగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 1985లో కానిస్టేబుల్‌ ఉద్యోగంలో చేరిన కిషన్‌కు ప్రభుత్వం 2012లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి కల్పించింది. కాగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన డీజీపీ సీనియార్టీ ప్రకారంగా పోలీసులకు పదోన్నతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు ధర్మారం పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న కిషన్‌కు ఏఎస్సైగా అవకాశం లభించింది.

డ్రైవర్ల హక్కుల సాధన కోసం పోరాటం

సుల్తానాబాద్‌: ప్రైవేట్‌ స్కూలు వ్యాన్, బస్‌ డ్రైవర్ల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటానికి కలిసి రావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి కడారి సునీల్‌ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం సమావేశాన్ని ఉద్దేశించి వారితో మాట్లాడారు. ప్రభుత్వ జీవో ప్రకారంగా జీతాలు, డ్రెస్‌ కోడ్, ఈఎస్‌ఐ సౌకర్యం, పీఎఫ్‌తో పాటు ప్రతి బస్సుకు క్లీనర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం పట్టణ అధ్యక్షుడిగా తోటపల్లి సంతోష్, ఉపాధ్యక్షుడిగా కరుణాకర్, మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా మిర్జా అక్రం, సహాయ కార్యదర్శులుగా సుల్తాన్, లక్ష్మణ్, మేచినేని కిషన్‌రావు, నెరెల్ల రాజయ్య, కోశాధికారిగా శ్రీనివాస్‌ను ఎన్నుకోగా నల్ల శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

అదుపుతప్పి ఆటో బోల్తా ఐదుగురికి గాయాలు

పెద్దపల్లిరూరల్‌: మండలంలోని నిట్టూరు గ్రామానికి చెందిన ఆటో సోమవారం బసంత్‌నగర్‌ వద్ద అదుపుతప్పడంతో బోల్తా పడింది. గోదావరిఖని నుంచి పెద్దపల్లి వైపు వస్తుండగా బైక్‌ అడ్డుగా రావడంతో తప్పించబోయి ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నిట్టూరుకు చెందిన బడుగు రాజయ్య తలకు తీవ్రగాయమైంది. అలాగే ఆటోలో ప్రయాణిస్తున్న బడుగు ఎల్లమ్మ, పద్మ, ఎల్లమ్మ, రాజయ్యలకు గాయాలయ్యాయి. బసంత్‌నగర్‌ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

తాటి చెట్టుపై నుంచి పడి గీతాకార్మికుడికి గాయాలు

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట గ్రామానికి చెందిన భూసారపు శ్రీనివాస్‌(38) తాటిచెట్టుపై నుంచి పడటంతో ఛాతిలో, ఇతరచోట్ల బలమైన గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స కోసం కరీంనగర్‌ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు భూసారపు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌ ప్రభుత్వాన్ని కోరారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | Child (or) Parent / Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt



BANK
POs, Clerks
Special
Reasoning

C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister. ***Ans:*** 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law. ***Ans:*** 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒ Y / S⁺
∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D —— P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S. ***Ans:*** 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78 ***Ans:*** 2

9) T is the grandmother of Q. ***Ans:*** 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R ***Ans:*** 3

11) Both P and Q are younger than V ***Ans:*** 4

నల్లనేలలో నయా జోష్

సింగరేణివ్యాప్తంగా నూతన సంవత్సరం(2018) వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గనులు, కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేశారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు.

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా లోని వివిధ గనులు, కార్యాలయాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌లు కట్ చేశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు తినిపించుకున్నారు. జీఎం కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఏరియా జీఎం కేవీ రమణమూర్తి, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న జీఎం, కార్యాలయ సిబ్బంది

బెల్లంపల్లి ఏరియాలో..

రెబ్బెన(కుమురంభీం జిల్లా): బెల్లంపల్లి ఏరియాలోని డోర్లి-1 ఓసీపీలో ప్రాజెక్టు అధికారి కొండయ్యతో పాటు అధికారులు, కార్మికులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇన్‌చార్జి మేనేజర్ నారాయణ, సంక్షేమాధికారి వేణు, ఇంజనీర్లు జ్ఞానేశ్వర్, చుక్కయ్య, వేణుగోపాల్, సర్వే అధికారి శెట్టి, డిప్యూటీ మేనేజర్ సునీల్, సౌరబ్ సుమన్ అదికారులు, కార్మికులు పాల్గొన్నారు.



డోర్లి-1 ఓసీపీలో కేక్ కట్ చేస్తున్న అధికారులు

రామగుండం-2 ఏరియాలో..

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): రామగుండం-2 ఏరియా పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు సైటాఫీస్‌లో ఆర్జీ-2 జీఎం విజయబాబు న్యూ ఇయర్ కేక్ కట్‌చేసి స్వీట్లను పంచిపెట్టారు. ప్రాజెక్టు అధికారి రమేష్, మేనేజర్ వెంకటయ్య, సేఫ్టీ అధికారి రాముడు, సంక్షేమాధికారి సునీల్ పాల్గొన్నారు.



ఓపీసీ-3 కేక్ కట్ చేస్తున్న జీఎం విజయబాబు

మణుగూరు ఏరియాలో..

మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం): మణుగూరు ఏరియాలోని జీఎం కార్యాలయంలో జీఎం సీహెచ్ నర్సింహారావు కేక్ కట్ చేశారు. ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 2017డిసెంబర్‌లో 113శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. మణుగూరు ఓసీలో ఫ్రీ వేబెన కోల్ సిస్టం పనులకు అనుమతులు వచ్చాయని, ఓసీకి ఫిబ్రవరి నెలాఖరులోగా మరో రెండు నూతన భారీ షావెల్స్ వస్తున్నాయన్నారు. ఎస్వోటు జీఎం ఎం సురేష్, పర్సనల్ మేనేజర్ రేవు సీతారాం, డీజీఎం సివిల్ సధాకర్, డీజీఎం ఐబీ బి రవి, డీజీఎం ఫైనాన్స్ వి రామారావు, ఏఎస్‌వో కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తాం

- కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

గోదావరిఖని(రామగుండం): సింగరేణి ఆర్జీ-1లో ఏరియాలో గడిచిన డిసెంబర్ నెలలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేశామని, ఇదే ఒరవడి కొనసాగిస్తూ వచ్చే మార్చి నాటికి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధిస్తూ 12 లక్షల టన్నుల బొగ్గు అదనంగా ఉత్పత్తి చేసే వీలుంటుందని ఆర్జీ-1 జీఎం వి.విజయ్‌పాల్‌రెడ్డి తెలిపారు. జీఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్‌చేసి అధికారులు, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆర్జీ-1 ఏరియాలోని భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తి 64 శాతం ఉంటే మేడిపల్లి ఓసీపీ ద్వారా 116 శాతం సాధించినట్లు చెప్పారు. డిసెంబర్‌లో మొత్తం 5.55 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 5.58 లక్షల టన్నులతో వంద శాతం సాధించినట్లు తెలిపారు. కాగా గడిచిన ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఆర్జీ-1 ఏరియాలో 95 శాతం బొగ్గు ఉత్పత్తి జరిగినట్టు ఆయన వివరించారు. గతంతో పోల్చితే భూగర్భ గనుల్లో ఐదు శాతం, ఓసీపీలో 10 శాతం బొగ్గు ఉత్పత్తి పెరిగిందని, రవాణా కూడా 29 శాతం, ఉత్పాదకత 20 శాతం పెరిగినట్టు ఆయన వెల్లడించారు. రక్షణ విషయంలో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, స్థానిక ఫైవింక్లయిన్ ఏరియా, గాంధీనగర్‌లో పార్కుల నిర్మాణం చేపట్టామని, వచ్చే మూడు నెలల్లో ఇవి పూర్తవుతాయని జీఎం తెలిపారు. గనులు, ఓసీపీలపై కార్మికులకనుగుణంగా క్యాంటీన్లను మెరుగుపర్చామన్నారు. కార్మికులు తమ దస్తులు, వస్తువులను భద్రపరుచుకునేందుకు లాకర్లను ఏర్పాటు చేయనున్నామని, త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. ప్రస్తుతం గోదావరినదిలో నీటి ప్రవాహం లేనికారణంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని, వచ్చే ఏడాది నుంచి మిషన్ భగీరథ ద్వారా నీరు క్వార్టర్లకు సరఫరా అవుతాయని ఆయన తెలిపారు. తాడిచర్ల బ్లాక్-2లో నవంబర్ నాటికి నిర్దేశిత డ్రిల్స్ వేసి బొగ్గు నిల్వలను నిర్ధారించారని, ఇందుకు కృషి చేసిన డీజీఎం శంకర్‌రావు, ఇతర అధికారులు, ఉద్యోగులను జీఎం అభినందించారు. ఇంకా ఈ సమావేశంలో ఎస్ఓటు జీఎం ఎం.త్యాగరాజు, హన్మంతరావు, ప్రసాద్, నవీన్, సత్యనారాయణ, శంకర్‌రావు, గంగాధర్, సమ్మయ్య, వీరారెడ్డి, హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి

మందమర్రి ఏరియాలో..



కేక్ కట్ చేస్తున్న జీఎం రాఘవులు

మందమర్రి(మంచిర్యాల జిల్లా): మందమర్రి ఏరియాలోని సివిల్ కార్యాలయంలో ఏరియా జీఎం రాఘవులు కేక్‌కట్ చేసి ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం సివిల్ రాజశేఖర్, ఈఈ జయప్రకాష్‌రెడ్డి, సూపర్‌వైజరు రాం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు మీట్ యువర్ జీఎం కార్యక్రమం

గోదావరిఖని(రామగుండం): సింగరేణి రామగుండం ఏరియా-1 పరిధిలో కార్మికులు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు మీట్ యువర్ జీఎం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధి బి.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల మొదటి సోమవారం నిర్వహించే కార్యక్రమాన్ని అనివార్య కారణాలతో మంగళవారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు లిఖిత పూర్వకంగా జీఎంకు సమస్యలు విన్నవించాలని సూచించారు.

ఓసీపీ-2లో నూతన షావల్ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-3 పరిధిలోని ఓసీపీ-2 ప్రాజెక్టులో సోమవారం నూతన షావల్‌ను ప్రాజెక్టు అధికారి వీరస్వామి ప్రారంభించారు. రూ. 3.5 కోట్లతో కొనుగోలు చేసిన 5 క్యూబిక్ మీటర్ల షావల్‌కు పూజలు నిర్వహించి ప్రారంబోత్సవం చేశారు. ఈసందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ జీవిత కాలం ముగిసిన రెండు షావల్స్ స్థానంలో కొత్త వాటిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. ఈయంత్రాన్ని ఓబీ, మట్టి వెలికితీత కోసం ఉపయోగించనున్నట్లు తెలిపారు. దీన్ని సకాలంలో సద్వినియోగం చేసుకుని బొగ్గు ఉత్పత్తిలో ముందంజలో నిలవాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఇంజినీర్ జగన్మోహన్‌రావు, మేనేజర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభించిన నూతన షావల్

'సేవ్ సింగరేణి-సేవ్ వర్కర్స్' ఉద్యమం..

ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్



గోదావరిఖని(పెద్దపల్లి జిల్లా): కార్మిక సమస్యల పరిష్కారానికి 'సేవ్ సింగరేణి-సేవ్ వర్కర్స్' పేరుతో జనవరి నుంచి జూన్ వరకు దశలవారీగా పోరాటం చేయనున్నట్లు ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీలోని నాయకులు రెండు బృందాలుగా ఏర్పడి అన్ని గనులు, ఓసీపీల లో పర్యటించి గనుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుంటారని ఆయన వివరించారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి టీబీజీకేఎస్ గెలిచినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఇప్పటికీ రక్షణ సమావేశాలు జరగకపోవడంతో కార్మికులు ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని పేర్కొన్నారు. 2016 అక్టోబర్ 6వ తేదిన, 2017 సెప్టెంబర్ 27వ తేదిన ముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు అనేక హామీలు ఇచ్చారని, కానీ వాటిని నెరవేర్చడంలో యూనియన్, పార్టీ, యాజమాన్యం పూర్తిగా విఫలమైందన్నారు. ఇంత జరుగుతున్నా టీబీజీకేఎస్ నాయకులు కనీసం కేసీఆర్‌ను అడిగే పరిస్థితుల్లో లేరని విమర్శించారు. ప్రారంభించబోయే కొత్త బొగ్గు గనుల్లో కార్మికుల వారసులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బడికెల రాజలింగం, ఎస్.నర్సింహారెడ్డి, గుమ్మడి కుమారస్వామి, పి.ధర్మపురి, సదానందం, బర్ల మనోహర్, విజయమోహన్, సాగర్, జగన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మంథని ప్రజలకు అంకితం

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం
- హాజరైన ఆర్థికమంత్రి ఈటల రాజేందర్

మంథని: మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నియోజకవర్గ ప్రజల కోసం అంకితం చేస్తున్నామని ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ అన్నారు. పట్టణంలోని గాంధీచౌక్ ఏరియాలో రూ.కోటితో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ ఆపద వచ్చిన తీర్చేలా ఎమ్మెల్యేల ఇళ్లు ఉండాలన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలు అర్థమైతేనే ప్రణాళికలు రూపొందించుకొని వాటిని తీర్చగలుగుతామన్నారు. మొదటి సంవత్సరంలోనే మంథని ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ఇంటిని చుట్టొచ్చారని, మరోసారి ప్రతి కుటుంబాన్ని కలిసేందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను తమకు నివేదికగా వస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతకుముందు రూ.కోటితో నిర్మించిన మంథని ప్రభుత్వ బాలికలు, బాలుర జూనియర్ కళాశాలల అదనపు తరగతి గదులను మంత్రి ప్రారంభించారు. బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. గాంధీచౌక్‌లో గణేష్ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎంపీపీ ఏగోళపు కమల, జెడ్పీటీసీ సభ్యురాలు మూల సరోజన, సర్పంచ్ పుట్ట శైలజ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఆకుల కిరణ్, శ్రీనివాసరావు, సింగిల్‌విండో అధ్యక్షుడు ఎక్కేటి అనంతరెడ్డి, నాయకులు ఏగోళపు శంకర్‌గౌడ్, ఎస్‌కే.యాకూబ్, పిట్ల గోపాల్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఈటల

మంత్రి వెళ్లగానే.. మందుతో విందు


తరగతి గదిలో మందుతో విందు

మంథని: ఇటు మంత్రి ప్రారంభించారో..లేదో.. అంతలోనే ఓ మందుబాబు విందు చేసుకున్నారు. ఈ ఘటన మంథనిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల భవనంలో సోమవారం జరిగింది. విద్యార్థుల సౌకర్యార్థం రూ.కోటితో అదనపు తరగతి గదులను నిర్మించారు. వీటిని సోమవారం మంత్రి ప్రారంభించారు. కొద్ది సేపటికే ఓ మందుబాబు మందుతో విందు చేసుకున్నాడు.

కమిషనరేట్ కీర్తిప్రతిష్టలను పెంచాలి

- రామగుండం సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్
- సీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గోదావరిఖని(రామగుండం): రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పోలీస్ కమిషనరేట్ అధికారులు, సిబ్బంది సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్‌ను కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతలు నియంత్రిస్తూ ప్రజలకు మరింత చేరువకావాలని సీపీ ఈ సందర్భంగా కోరారు. అధికారులు మిషన్ 2018 ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు చేరుకోవాలని, అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేసి రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తిప్రతిష్టలు పెంచాలని సూచించారు. ప్రజలతో మంచి సంబంధాలు పెంచుకోవాలని, కిందిస్థాయి సిబ్బంది కానిస్టేబుళ్లతో మంచిగా ప్రవర్తించాలని, వారికి మానసికంగా ధైర్యం కలిపించాలన్నారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రజలతో మంచి సంబంధాలు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరితో మంచిగా ప్రవర్తించి పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఉండాలని, నేరాల అదుపు, ఫిర్యాదు ఇచ్చిన వారి సమస్యలను తొందరగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు వేణుగోపాల్, రవికుమార్, అపూర్వరావు, హబీబ్ ఖాన్, గౌస్‌బాబా, పార్థసారథి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

రామగుండం ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం ప్రారంభం

గోదావరిఖని: రామగుండం కమిషనరేట్ పరిధిలో గోదావరిఖనిలో ట్రాఫిక్ రామగుండం ఏసీపీ కార్యాలయాన్ని సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ పరంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అడిషనల్ డీసీపీ రవికుమార్, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విజయసారథి, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, సీసీఎఫ్ ఏసీపీ చంద్రయ్య, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజమౌళి, నాగరాజు పాల్గొన్నారు.


ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సీపీ దుగ్గల్

ఎన్టీపీసీలో 14,305 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి

- వార్షిక లక్ష్యం 19,637 మిలియన్ యూనిట్లు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం విద్యుత్‌సంస్థ తొమ్మిది నెలల కాలంలో 14,305 మిలియన్ యూనిట్లను 83.36శాతం ప్లాంటు లోడ్‌ఫ్యాక్టర్(పీఎల్‌ఎఫ్)తో విద్యుత్ ఉత్పత్తి చేసింది. డిసెంబర్‌లో 1,600 మిలియన్ యూనిట్లను 82.74శాతం ప్లాంటు లోడ్ ఫ్యాక్టర్(పీఎల్‌ఎఫ్)తో ఉత్పత్తి చేసింది. మిగిలిన మూడు నెలల్లో నిర్దేశిత లక్ష్యానికి 5,332 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంది. 2017–18 ఆర్థిక సంవత్సరంలో 19,637 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని వార్షిక లక్ష్యంగా నిర్ణయించారు.

నూతన పంథాలో ముందుగు సాగుదాం

- రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే


కమ్యూనికేషన్ డైరెక్టరీని ఆవిష్కరిస్తున్న ఈడీ దూబే

జ్యోతినగర్(రామగుండం): నూతన సంవత్సరం అందరు సరికొత్త ఆలోచనలతో నూతన పంథాలో ముందుకుసాగాలని ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దిలీప్‌కుమార్ దూబే అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పరిపాలనా భవనంలో 2018 సంవత్సర క్యాలెండర్‌తో పాటు ఎన్టీపీసీ సంస్థ కమ్యూనికేషన్ డైరెక్టరీలు ఆవిష్కరించి మాట్లాడారు. కొత్త సంవత్సరంలో అందరు ఆనందంగా ఉండాలని కోరారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు ప్రతి అంశంలోనూ సహకారం ఉండాలన్నారు. ఉద్యోగులు సమాజ సేవలు చేయాలన్నారు. ఎన్టీపీసీ సంస్థ కమ్యూనికేషన్ విభాగం వారు ముద్రించిన డైరెక్టరీ చాలా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు రవీంద్ర, బాబ్జి, ఏకే.జైన్, డాక్టర్ శశ్మితాడ్యాష్, ఏజీఎం రఫిక్ ఉల్ ఇస్లాం, ఎన్టీపీసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్క సుదర్శన్, ప్రధానకార్యదర్శి రవికుమార్, నర్సయ్య, సాయిలు, శ్యాంసుందర్, వెంకటస్వామి, రాజనర్సుతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రజలకు పథకాలు అందేలా చూడాలి

- ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ


కేక్ కట్ చేస్తున్న ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ

గోదావరిఖని(రామగుండం): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ అన్నారు. స్థానిక గౌతమినగర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో సోమవారం కొత్త సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోశారు. టీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, సోమారపు అరుణ్‌కుమార్, గుంపుల ఓదెలు, దాసరి సావిత్రి, సీహెచ్ మొగిళి, మంచికట్ల భిక్షపతి, నీరటి శ్రీనివాస్, చెప్యాల రామారావు, దుండె మల్లేశం, బి.అనిల్‌యాదవ్, నగునూరి రాజు, కిషన్‌రావు, శంకర్, రాజకుమార్, అజీం పాల్గొన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో లక్ష్మీనగర్ టీబజార్‌లో కేక్ కట్ చేశారు. టీఎస్‌ఆర్టీసీ పర్సనల్ సెక్రటరీ ఎం.గంగాధర్, చాంబర్ ఆఫ్ కామర్స్, ట్రేడ్ అధ్యక్ష, కార్యదర్శులు జి.రవీంద్రాచారి, బంక రామస్వామి, జి.రాజు, శంకర్, సంపత్, ఆవునూరి శంకర్, దొమ్మటి తిరుపతి పాల్గొన్నారు. గాంధీనగర్‌లోని సీఎస్‌ఐ చర్చిలో వేడుకలు నిర్వహించారు. జీఎంకాలనీలోని అమ్మ పరివార్, లెనిన్‌నగర్‌లోని ఆదరణ నిస్సహాయ పిల్లల మధ్య రామగుండం సీపీ విక్రమ్‌జిత్‌దుగ్గల్ కేక్ కోశారు. అడిషనల్ డీసీపీ రవికుమార్, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, ట్రాఫిక్ ఏసీపీ వెంకటరమణ, సీసీఎస్ ఏసీపీ చంద్రయ్య, వన్‌టౌన్ సీఐ జి.కృష్ణ, స్వచ్ఛంద సంఘాల సలహాదారులు దయానంద్ గాంధీ, చర్చిపాస్టర్లు రెవరెండ్ సుదర్శన్, విక్టర్ పాల్, ఆశ్రమ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, సంధ్య, ఈవీ లక్ష్మి, సీహెచ్ కృష్ణ, అర్చన, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు పెద్దపల్లికి ఇన్‌చార్జి కలెక్టర్

- జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం


ఆర్‌వీ కర్ణన్

పెద్దపల్లిఅర్బన్: జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఆర్వీ కర్ణన్ మంగళవారం పెద్దపల్లికి రానున్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. జిల్లాలో కొనసాగుతున్న భూప్రక్షాళన సర్వే, ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, భూములు కోల్పోయిన వారి పరిహారం, ప్రభుత్వ పథకాల అమలు తీరు వివరాలను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం భారీ నీటిపారుదలశాఖకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొననున్నారు.

హలో సాక్షి..
గోదావరిఖని : 9705348008
గోదావరిఖనిటౌన్ : 9705346610
కోల్‌సిటీ : 9010201669
యైటింక్లయిన్‌కాలనీ : 9705346608
జ్యోతినగర్ : 9494985525
రామగుండం : 9010201670
బసంత్‌నగర్ : 9705346654

సాక్షి పెద్దపల్లి
మంగళవారం | జనవరి | 2 | 2018
మన రామగుండం





యైటింక్లయిన్‌కాలనీ: తెలంగాణ చౌరస్తాలోని వాటర్ ట్యాంక్ చౌరస్తా రోడ్డు సైడ్‌బర్మ్స్ లేక ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరుపక్కల మట్టి కొట్టుకుపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సింగరేణి యాజమాన్యం సైడ్‌బర్మ్స్ కోసం మట్టి పోయించాలని కార్మికకుటుంబాలు కోరుతున్నాయి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010201669

యైటింక్లయిన్‌కాలనీ: 40వేల జనాభా ఉన్న యైటింక్లయిన్‌కాలనీ పట్టణంలో వారసంత లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వారంలో రెండు రోజులున్న సంతను ఒక్కరోజుకు కుదించడంతో వారం రోజుల కూరగాయలు ఒక్కరోజే కొనుగోలు చేసి భద్రపర్చుకోవడం ఇబ్బందిగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటర్ ట్యాంక్ చౌరస్తా సమీపంలోని ఖాళీప్రాంతంలో వారసంత ఏర్పాటుకోసం కలెక్టర్ స్వయంగా వచ్చి పరిశీలించి వెళ్లారు. కానీ ఇప్పటివరకు మోక్షం కలగలేదు. వారంలో రెండు రోజులు జరిగే సంతల్లో కొనుగోలు చేసి కూరగాయలు మిగితా రోజులు ఫ్రిజ్‌లో పెట్టుకుని వాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలనీతో పాటు వెంకట్రావ్‌పల్లి, పెద్దంపేట్, అల్లూరు, పోతన కాలనీ, న్యూమారేడుపాక ప్రాంతాల ప్రజలు కూడా ఇక్కడి వారసంతకు వచ్చి కూరగాయలు కొనుగోలు చేసుకుని వెళ్తున్నారు.



డెయిలీ మార్కెట్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలం ఇదే..

మార్కెట్‌కు మోక్షమెప్పుడో

- తాజా కూరగాయల కోసం ఇబ్బంది
- పట్టించుకోని అధికారులు
- కలెక్టర్ వచ్చి పరిశీలించి వెళ్లినా మోక్షం కరువు
- సంత మూసివేయడంతో మరింత ఇబ్బంది

పోలీసులు దూరంగా కూర్చోమన్నారని..

చోరీలకు ఆస్కారం లేకుండా వారసంతలో వ్యాపారస్తులు పోలీసులు దూరంగా కూర్చోమన్నారనే సాకుతో గతవారం నుంచి సంతలో కూరగాయల విక్రయాన్ని నిలిపివేశారు. కొద్దిమంది రైతులు ఈ సంతలో కూరగాయలు అమ్మేందుకు వచ్చినప్పటికీ వ్యాపారస్తులు వారిని అడ్డుకుని వెనక్కి పంపారు. వారంలో రెండు రోజుల సంత ఏర్పాటుతో మాకు పెద్దగా వ్యాపారం జరగడంలేదని, ఇక నుంచి వారంలో గురువారం మాత్రమే సంత ఏర్పాటుచేస్తామని పేర్కొంటున్నారు.

రోజువారీ సంత నిర్వహించాలి



వారంలో రెండు రోజులు కొనసాగే వారసంతను ఒక్కరోజుకు కుదించారు. తాజా కూరగాయల కోసం ఇబ్బంది పడుతున్నాం. అత్యవసరంగా ఫంక్షన్ కోసం కూరగాయలు కొనుక్కోవాలంటే 15 కిలోమీటర్ల దూరంలోని గోదావరిఖనికి వెళ్లాల్సివస్తోంది. రైతుల నుంచి నేరుగా తాజా కూరగాయలు కొనుగోలు చేసేందుకు డెయిలీ వెజిటెబుల్ మార్కెట్ ఏర్పాటుచేయాలి. **– రాఘవరెడ్డి, సింగరేణి ఉద్యోగి**

వారం రోజుల్లో టెండర్ ప్రారంభం



వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఫిబ్రవరిలో నాలుగు డెయిలీ మార్కెట్లు ప్రారంభానికి నిధులు మంజూరయ్యాయి. నాలుగు కోట్లతో రామగుండంలో ఒకటి, గోదావరిఖనిలో రెండు, యైటింక్లయిన్‌కాలనీలో ఒక్కటి చొప్పున దినసరి కూరగాయల సంతలు ఫిబ్రవరిలో ఏర్పాటుకాబోతున్నాయి. **– కొంకటి లక్ష్మినారాయణ, మేయర్, రామగుండం**

న్యూస్ బాక్స్

సీనియర్ పెన్షనర్లకు ఘన సన్మానం

రామగుండం: రైల్వేలో పదవీ విరమణ పొంది 75 ఏళ్ల వయస్సు పూర్తిచేసుకున్న సీనియర్ పెన్షనర్లను సోమవారం దక్షిణ మధ్య రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో నర్సమ్మ, చంద్రయ్య, లక్ష్మీకాంతలను శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మస్తాన్‌ఖాన్, అబ్దుల్ ఘనీ, జన్ను మాణిక్యం, వడ్డీల నర్సయ్య తదితరులున్నారు.

పడిపూజలో పాల్గొన్న ఆర్టీసీ చైర్మన్

పాలకుర్తి: మండలంలోని బసంత్‌నగర్ శ్రీకోదండ రామాలయం ఆవరణలోని అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. గురుస్వామి నంబూద్రీస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట ఎంపీపీ ఆడెపు రాజేశం, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ ముత్యం సంతోష్, అయ్యప్ప మాలధారణ భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ క్లబ్ కార్యదర్శి పదవికి జరిగే ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు సోమవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మొత్తం 431 మంది ఓటర్లుకాగా ఈ ఎన్నికల బరిలో నిలిచేందుకు కార్మికులు కచ్చపాక తిరుపతి, శ్యాంసుందర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి సదానందంకు సమర్పించారు. ఈ నెల 8న ఎన్నికలు జరగనున్నాయి.

లాండ్రీ ధరల పట్టిక ఆవిష్కరణ

గోదావరిఖని: స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో లాండ్రీ ధరల పట్టికను రజక లాండ్రి షాప్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. రజకుల హక్కుల సాధనకు నిరంతరం కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బండి లక్ష్మణ్, మామిడి ఆగయ్య, కొండపర్తి సంజీవ్, నగునూరి రాజు, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

సీఐలుగా పదోన్నతి పొందిన వారికి సన్మానం

గోదావరిఖని/కోల్‌సిటీ: రామగుండం కమిషనరేట్ పరిధిలో సీఐలుగా పదోన్నతి పొందిన వారిని ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. సీఐలుగా పదోన్నతి పొందిన ఏకే మహేందర్, రమేశ్‌బాబు, శ్రీనివాస్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్లల ఆశ్రమంలో సీఐగా పదోన్నతి పొందిన మహేందర్ శనివారం రాత్రి తన పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఆశ్రమంలో పిల్లల మధ్య కేక్ కట్‌చేసి, వారికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రాఫర్ మూర్తి ఆధ్వర్యంలో ఆశ్రమానికి 25 కిలోల బియ్యం అందించారు. తిరుమల్‌నగర్‌కు చెందిన ధానుక చంద్రమౌళి, శోభ దంపతుల పుట్టిన రోజు వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పిల్లలకు అన్నదానం చేశారు. సభ్యులు టీట్ల రమేశ్‌బాబు, అయి త మోహన్‌రెడ్డి, కన్నం తిరుపతి, ధార జ్యోతి, మనోహర్, ఆశ్రమ నిర్వాహకులు రాజయ్య, భూలక్ష్మి, ప్రసాద్ పాల్గొన్నారు.



ఆశ్రమానికి బియ్యం పంపిణీ చేస్తున్న సీఐ మహేందర్

కార్పొరేటర్ దంపతులకు క్రైస్తవుల సన్మానం

రామగుండం: కులమతాలకతీతంగా హిందూ, ముస్లిం, క్రైస్తవుల పండుగ శుభకార్యాల్లో పాల్గొంటున్న 50వ డివిజన్ కార్పొరేటర్ షమీమ్ సుల్తానాతో పాటు ఆమెభర్త అహ్మద్‌బాబును సోమవారం క్రైస్తవులు శాలువ, పూలమాలతో సన్మానించారు. విద్యుత్‌నగర్‌లోని సీఎస్ఐ చర్చిలో అర్ధరాత్రి న్యూ ఇయర్ సంబరాల్లో భాగంగా చర్చిలో క్రైస్తవులతో కలిసి కేక్‌కట్ చేసి పరస్పరం మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. చర్చి ప్రతినిధులు ఏసుపాదం, కిరణ్ సన్మానించారు.



సన్మానిస్తున్న క్రైస్తవులు ఏసుపాదం, కిరణ్

లోకల్ వాయిస్

పందుల బెడద తగ్గించాలి



గోదావరిఖనిటౌన్: రాంనగర్‌లో పందుల బెడద తీవ్రంగా ఉంది. కొంతకాలంగా సంబంధిత అధికారులకు వినతులు అందించిన ప్రయోజనం లేదు. పందులతో వ్యాధులు ప్రభలుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలి.
– సత్యం, రాంనగర్

లీకేజీలు అరికట్టాలి



గోదావరిఖనిటౌన్: కార్పొరేషన్ అధికారులు మంచినీటి పంపులకు లీకేజీలను నివారించాలి. లేకుంటే లీకేజీల వద్ద తాగునీరు పంపుల్లో మురుగునీరు కలిసి ప్రజలు వ్యాధులకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించాలి.
– సమ్మయ్య, మార్కండేయకాలనీ

మన రామగుండం
సాక్షి పెద్దపల్లి
మంగళవారం | జనవరి | 2 | 2018

వెండితెర



టైగర్ జిందా హై (హిందీ)
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.
ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.
హలో
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

రోడ్డు భద్రతపై అవగాహన సంతకాల సేకరణ



ప్రధాన చౌరస్తా వద్ద సేకరిస్తున్న సంతకాలు

గోదావరిఖనిటౌన్: ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రధాన చౌరస్తా వద్ద 365 రోజులు ప్రతినిత్యం అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వాహనాలు నడిపే వారందరు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగస్వాములు కావాలని కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. టూటౌన్ సీఐ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత విషయంలో అవగాహన కలిగి ఉండి ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, లైసెన్స్, ఇతర అన్ని సర్టిఫికేట్లు కలిగి ఉండాలన్నారు. నాయకులు గిరిలాల్, శంకర్, శ్రీనివాస్, సుధ, మాధురి, రఘు, రమేశ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతరలో స్టాళ్ల ఏర్పాటుకు వేలం

గోదావరిఖని: గోదావరి నది సమీపంలో ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు నిర్వహించే శ్రీ సమ్మక్క–సారలమ్మ జాతరలో వివిధ స్టాళ్ల ఏర్పాటు చేసుకునేందుకు ఈనెల 6న బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు జాతర కార్యనిర్వాహణాధికారి మారుతి తెలిపారు. టెంకాయలు, బెల్లం, చల్లని పానీయాలు, పుట్నాలు, బోలు ప్యాలాలు అమ్ముకునేందుకు వేలం నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు టెండరు దరఖాస్తులు 6నుంచి 12 గంటల వరకు రూ.200 కార్యనిర్వాహణాధికారికి చెల్లించి రశీదు పొందవచ్చని, అనంతరం వేలం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



పిల్లలకు మిఠాయి తినిపిస్తున్న ఆర్టీసీ చైర్మన్ సత్యనారాయణ,



కేక్ కట్ చేస్తున్న సీఐ వాసుదేవరావు

గోదావరిఖనిటౌన్/పాలకుర్తి/జ్యోతినగర్/కోల్‌సిటీ: గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో 2018 న్యూ ఇయర్ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానికంగా ఉన్న ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హనుమాన్‌నగర్‌లోని మేయర్ కొంకటి లక్ష్మి నారాయణ ఇంట్లో అయ్యప్ప పడిపూజ, అన్నదానం చేశారు. సప్తగిరి కాలనీలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ముల్కల గోవర్ధన శాస్త్రీ కేక్ కట్‌చేశారు, గాంధీనగర్‌లోని మనోచైతన్యలో న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు. కార్పొరేషన్ కమిషనర్ జన్మదినం సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానంచేశారు. మనోచైతన్య నిర్వాహకులు కృష్ణకుమార్, సిబ్బంది, పాల్గొన్నారు. కేశోరాం వర్కర్స్ క్లబ్‌లో కంపెనీ ఆధ్వర్యంలో ప్లాంట్ హెడ్ శివ నాగేశ్వరరావు దంపతులు కేక్ కట్‌చేసి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.మేనేజర్ కె.ఎన్.రావు, అధికారులు,కార్మికులుపాల్గొన్నారు.

ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో..

ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్‌లో రామగుండం సర్కిల్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు నిర్వహించారు రామగుండం సీఐ వాసుదేవరావు కేక్ కట్‌చేశారు. ఎన్టీపీసీ ఎస్సై చంద్రకుమార్, రామగుండం ఎస్సైలు రాజ్‌కుమార్, సాబీరొద్దీన్‌పాల్గొన్నారు.

పిల్లల ఆశ్రమాల్లో వేడుకలు

గోదావరిఖని లెనిన్‌నగర్‌లోని ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసంలో ఆశ్రమం పిల్లలకు ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ, ఎన్టీసీలో ఎన్టీపీసీ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దూబే హాజరై స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ బోనగిరి శ్రీనివాసరావు, టీఆర్‌ఎస్ ఫ్లోర్‌లీడర్ ముప్పిడి సత్యప్రసాద్, ఆశ్రమ నిర్వాహకులు ఈవీ లక్ష్మీ, అర్చన, సీహెచ్ కృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆశ్రమానికి రూ.1,116 విరాళం..

గోదావరిఖని జీఎంకాలనీలోని అమ్మపరివార్ ఆశ్రమంలో ఎన్టీపీసీకి చెందిన ఆర్‌వీ. నర్సింగారావు రూ.1,116 నగదును విరాళంగా అందించారు. అనాథ పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, పండ్లను టీఆర్‌ఎస్ నాయకుడు కోరుకంటి చందర్ పంపిణీ చేశారు. రాజేశ్, నిజామొద్దీన్, నల్లి ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జెడ్పీటీసీ



సీఎంకు పుష్పగుచ్ఛం అందిస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

రామగుండం: న్యూ ఇయర్ సందర్భంగా సోమవారం రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి హైదరాబాద్‌కు వెళ్లి ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ పుష్పగుచ్ఛం స్వీకరించి ఆమెను దీవించారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరేలా కృషి చేయాలని పేర్కొన్నారు. జెడ్పీటీసీతో పాటు ఆమె భర్త కందుల పోశం తదితరులున్నారు.

శ్రీధర్‌బాబును కలిసిన మక్కాన్‌సింగ్

ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన కేశోరాం కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు, మాజీ శాప్ చైర్మన్ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీధర్‌బాబు స్పందిస్తూ రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతంపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారన్నారు.

సీఎంను కలిసిన విజయ్‌రెడ్డి

జ్యోతినగర్: హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయ్‌రెడ్డి కలుసుకుని పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

భిక్షాటకులకు స్వెటర్లు పంపిణీ



స్వెటర్లు పంపిణీ చేస్తున్న సీఐ వెంకటేశ్వర్లు,

గోదావరిఖనిటౌన్: నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని పారి శ్రామిక ప్రాంతంలోని పలు కాలనీల్లో బిక్షాటన చేస్తున్న 100 మందికి స్వెటర్లను పంపిణీ చేశారు. ప్రధానచౌరస్తావద్ద సీఐ వెంకటేశ్వర్లు బిక్షాట కులకు స్వెటర్లను పంపిణీ అందించారు. నీడ స్వచ్ఛంద సంస్థ సేవలను కొనియాడారు. నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేశ్‌గౌడ్, బాల రాజ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు



రామగుండం: నూతన సంవత్సరంలో మహిళలను అన్నిరంగాల్లో చైతన్య పరచడమే పెద్దపల్లి జిల్లా అభివృద్ధి ఫోరం ప్రధాన లక్ష్యమని ఫోరం ప్రతినిధి, టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దంపేట శంకర్ అన్నారు. సోమవారం కుందనపల్లిలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో భాగంగా వేకువజాము నుంచి మహిళలు ఇంటి ముంగిట్లో వేసిన ముగ్గులను ఫోరం ప్రతినిధులు పరిశీలించి ఫోటోలు తీసి సదరు మహిళకు టోకెన్ నెంబర్ అందించారు. మంగళవారం పంచాయతీ కార్యాలయలో ఐదుగురు మహిళలకు ఉత్తమ బహుమతులు అందించి, ప్రతీ మహిళకు వెండి లక్ష్మిగణపతి ప్రతిమలను బహుమతిగా ప్రదానం చేయనున్నట్లు శంకర్ తెలిపారు. సర్పంచ్ మేకల సరస్వతి, నాయకులు మేకల మైసయ్య తదితరులున్నారు.

ఆటో బోల్తా: నలుగురికి గాయాలు

పాలకుర్తి: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ సమీపంలోని బస్టాండ్ వద్ద సోమవారం బైక్‌ను తప్పించబోయి ఆటో బోల్తా పడిన ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. బసంత్‌నగర్ పోలీసుల వివరాల ప్రకారం గోదావరిఖని విఠల్‌నగర్‌కు చెందిన సుద్దాల ప్రభాకర్ తన బైక్‌పై బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో గోదావరిఖని నుంచి నిట్టూర్‌కు వెళ్తున్న ఆటో ఎదురుగా ఉన్న బైక్‌ను తప్పించబోయి డివైవర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న బాడుగు రాజయ్య (50)కు తీవ్రగాయాలు కాగా, బాడుగు ఎలమ్మ(65), బాడుగు పద్మ(40), బాడుగు ఎల్లమ్మ(38)కు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు సమాచారంతో వెంటనే క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హెచ్‌కేఆర్ టోల్‌ప్లాజా అంబులెన్స్ ద్వారా పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

ఘనంగా దళితుల విజయ్ దివస్

గోదావరిఖని: తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ ట్రస్ట్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా దళితుల విజయ్ దివస్‌ను నిర్వహించారు. భీం కోరెగాం అమర బెటాలియన్ సభ్యులకు నివాళులర్పించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. వైస్ చైర్మన్ అడకాపురం చంద్రమౌళి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. లాల్‌బహదూర్‌నగర్‌లోని కార్యాలయంలో మాల మహానాడు అధికార ప్రతినిధి వెల్తురు సదానందం ఆధ్వర్యంలో మహర్ సైనికులకు నివాళులర్పించారు. అంబేద్కర్ ట్రస్ట్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మామిడిపెల్లి బాపయ్య, మైసరాజేశ్, బొంకూరి మధు, డాక్టర్ సదానందం, జాతీయ అధ్యక్షుడు వెల్తురు మల్లయ్య, గడ్డం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై దాడి

కోల్‌సిటీ: హనుమాన్‌నగర్‌లో కొందరు యువకులు అర్ధరాత్రి న్యూఇయర్ వేడుకల్లో స్థానిక యువకులతో జరిగిన గొడవ చివరికి దాడి వరకు వెళ్లిది. ఈ గొడవలో మల్లికార్జున్‌నగర్‌కు చెందిన ఇరుగురాల సతీశ్ యువకుడిని, హనుమాన్‌నగర్‌కు చెందిన సందీప్, రాజేందర్ మరికొందరు తలపై దాడిచేశారని సతీశ్ బంధువు ఆర్నకొండ వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు సతీశ్‌ను హుటాహుటిన ప్రభుత్వాస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జి.కృష్ణ తెలిపారు.

జిల్లా స్థాయి వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుల ఎంపిక

గోదావరిఖని: ఈనెల 6,7,8 తేదీల్లో గోదావరిఖనిలో నిర్వహించే తెలంగాణ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ జూనియర్, సబ్ జూనియర్ క్రీడాకారులను ఎంపిక చేశారు. సోమవారం సింగరేణి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో 98 మంది క్రీడాకారులు పాల్గొనగా, వివిధ క్యాటగిరిల్లో బాలుర నుంచి 16 మంది, బాలికల నుంచి 16 మందిని ఎంపిక చేసినట్లు పెద్దపల్లి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమారపు అరుణ్‌కుమార్, కార్యదర్శి గాండ్ల రాజయ్య తెలిపారు. బాలికల విభాగంలో ఎం.శ్రీవాణి, అముక్తమాల్యద, ఎన్.సుప్రియ, కె.నిహారిక, ఎం.సమ్మక్క, సిహెచ్.లలిత, సంధ్య, లక్ష్మిసిందు, డి.మిథ, డి.దీపిక, వి.మంజుల, జి.అఖిల, ప్రతిమ, బాలుర విభాగంలో దేవరాజ్, సాయికృష్ణ, రామ్‌దేవ్, అనిల్‌కుమార్, పవన్, మీనేష్, నవీన్, డి.నవీన్, శివరామకృష్ణ, టి.వంశీ, ఎండి అఫ్జల్, ఎస్‌డీ యూసుఫ్, సిహెచ్ రోహిత్ ఉన్నారు.

హలో సాక్షి..
మంథని : 9440381258
సెంటినరీకాలనీ : 9866444343
కమాన్‌పూర్ : 9849433556
ముత్తారం : 9705346624

సాక్షి పెద్దపల్లి
మన మంథని
మంగళవారం | జనవరి | 2 | 2018



రామగిరి(సెంటినరీకాలనీ): రత్నాపూర్ పంచాయితీ పరిధి పన్నూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన చేతిపంపు మిషన్‌భగీరథ పైపులైను పనుల మూలంగా బురదలో కూరుకు పోయింది. వెంటనే వినియోగంలోకి తీసుకురావాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

రామగిరి(సెంటినరీకాలనీ): వేసవిలో పశువులకు తాగునీటి సమస్య అధికం కావడంతో నీటి ఎద్దడి ఉండి అధిక పశువులు ఉన్న గ్రామపంచాయితీలకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో భాగంగా నీటి తొట్టెలను నిర్మించడంతో పాటు అక్కడ నీటి సదుపాయానికి నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా ఒక్కో తొట్టె నిర్మాణానికి సుమారు రూ.40 వేలను పంచాయితీలకు కేటాయించింది. ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలో పెంచికల్‌పేట, రత్నాపూర్, కల్వచర్ల, సుందిళ్ల గ్రామాల్లో రెండేసి చొప్పన కేటాయించారు. కాగా కల్వచర్లలో నీటి వసతి మూలంగా నిర్మాణం చేపట్టకపోగా రత్నాపూర్, పెంచికల్‌పేట్, సుందిళ్లలో నిర్మించిన తొట్లు పూర్తిగా వృథాగా మారాయి.



నిరుపయోగంగా నీటి తొట్టెలు

- దాహార్తితో పశువులు
- లక్షల ప్రజాధనం వృథా
- ఉపాధిహామీతో నిధులతో నిర్మాణాలు
- పట్టించుకోని పాలకవర్గం

నీటి తొట్టెలు నిర్మాణాలు చేపట్టి వాటి వసతులను చూసుకోవాల్సిన బాధ్యతను పంచాయతీలకే అప్పగించింది. పంచాయతీల్లో సిబ్బంది కొరత తొట్టెల్లో నీటిని నింపకపోవడంతో నిర్మించిన తొట్లన్నింటిలో పిచ్చి మొక్కలు పెరగడంతో పాటు పగుళ్లబారిన పడిపోతున్నాయి.

మురుగునీరే దిక్కు

నీటి తొట్టెల్లో నీరు లేకపోవడంతో పశువులు పంట పొలాలు వాగు వంకల్లో దొరికే మురుగు నీటితోనే సరిపెట్టుకోవాల్సి వస్తుంది. వర్షాకాలంలో చెరువులు కుంటల్లో నీరు ఉండటంతో దాహాన్ని చల్లార్చుకుంటున్నాయి.

వేసవి వచ్చిందంటే నీటికి కటకటే

వేసవికాలం వచ్చిందంటే పశువులను పశువుల కాపరులు దగ్గరలోని రామగిరిఖిల్లా వైపు మేతకు తోలుకెళుతుంటారు. ఆ సమయంలో ఖిల్లా ప్రాంతంలో తాగునీరు లభించక అల్లాడుతుంటాయి. నీటి తొట్టెలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు వస్తే పశువుల దాహార్తి చల్లారుతుందని కాపరులు పేర్కొంటున్నారు.

మరమ్మతులు చేపట్టాలి



తొట్టెలు పగుళ్ల బారిన పడటంతో పాటు పిచ్చి మొక్కలు పెరిగి నిరుపయోగంగా మారాయి. వాటిని వినియోగంలోకి తీసుకురావాలి

– ఒజ్జ ఓదెలు, కాసారం

వినియోగంలోకి తెస్తాం



నీటి సమస్య, సిబ్బంది సమస్య మూలంగా తొట్టెలను పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా మారిన మాట వాస్తవం. సింగరేణి యాజమాన్యం సహకారంతో నీటి తొట్టెల ప్రాంతంలో బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి వాటిని వినియోగంలోకి తెస్తాం.

– బోగె లింగయ్య, సర్పంచ్, రత్నాపూర్

న్యూస్ బాక్స్

బీఎస్పీ సైకిల్ యాత్ర

రామగిరి(సెంటినరీకాలనీ): మహానుభావులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ సోమవారం బీఎస్పీ మంథని నియోజవర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ ఆధ్వర్యంలో కల్వచర్ల నుంచి సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎస్పీ ఆధ్వర్యంలో చేపడుతున్న సైకిల్ యాత్ర అన్ని గ్రామాల్లో తిరుగుతూ మహానుభావుల ఆశలు ఆశయాలను అందరికి వివరించడం జరుగుతుందని వారి ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. సైకిల్ యాత్రకు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ మద్దతు పలికారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కన్నూరి ప్రేమ్‌కుమార్, ఇరుగురాల సది, రాజు పాల్గొన్నారు.

ఏటీఎంలో డబ్బులు నిల్

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకు పక్కన ఏర్పాటు చేసిన ఏటీఎం సెంటర్‌లో నెల రోజుల నుంచి నగదు అందుబాటులో పెట్టకపోవడంతో ఏటీఎం వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎంలో నగదు అంటుబాటులో లేక పోవడంతో రూ.500, రూ.1000, రూ.2000ను బ్యాంకులో ఆరగంట పాటు క్యూలో నిలబడితే తప్ప చేతికి డబ్బులు అందడం లేదని ఖాతాదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఏటీఎంలో లిమిట్‌గా డబ్బులు వచ్చే విధంగా నగదు అందుబాటులో ఉండే విధంగా బ్యాంకు అధికారులు చూడాలని ఖాతాదారులు కోరుతున్నారు.

హాస్టల్‌ను సందర్శించకుండా వెళ్లిన మంత్రి

- నిరాశ చెందిన విద్యార్థినులు

మంథని: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి ఈటెల రాజేందర్‌ను కళాశాల వసతి గృహ విద్యార్థులు కల్సి తమ వసతి గృహానికి రావాలని కోరారు.మీ ౦కు ఏం కావాలో చెప్పండి అని మంత్రి అనగా మీరు మా వసతి గృహానికి వస్తే సరీ అనడంతో సరే వస్తానని అక్కడి నుంచి కదిలారు. అయితే బిజీ షెడ్యూల్ వల్ల మంత్రి వసతి గృహం సందర్శించకుండానే వెల్లడంతో విద్యార్థులు నిరాశ చెందారు.

అంబేద్కర్ అవార్డు గ్రహీతకు సన్మానం



కమాన్‌పూర్: ఉమ్మడి కమాన్‌పూర్ మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన తొగరి తిరుపతిని సోమవారం మండలంలోని పేరపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తిరుపతి స్వచ్ఛంద కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, పుస్తకాలను పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల తిరుపతి నేషనల్ ఫిలాసఫీ అవార్డు అందుకున్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేద విద్యార్థులకు ఆర్థికసాయం, స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు గుంటి కిష్టయ్య, తీగుట్ల మొగిలి, తొగరి అశోక్, కుమ్మరి అనిత, సంభోజి కుమార్, భూపెల్లి పైడి రావు, సరస్వతి, తొగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

తుమ్మ పొదలను తొలగించాలి



రామగిరి(సెంటినరీకాలనీ): సెంటినరీకాలనీలోని జోన్–2లో రాణిరుద్రమదేవి క్రీడా మైదానం రెండవ గేట్ ప్రక్కన రాంనగర్ వెళ్లే రహదారిలో పూర్తిగా తుమ్మచెట్లు పెరిగి రోడ్డు వెంట నడవకుండా తయారైంది. సింగరేణి యాజమాన్యం చెట్లను తొలగించి, ప్రజలకు సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

– జి.కె. రాజు, సెంటినరీకాలనీ



12
మన మంథని
సాక్షి పెద్దపల్లి
మంగళవారం | జనవరి | 2 | 2018



వెండితెర



పడిపోయా నీ మాయలో..
శ్రీనివాస(ఫోన్–241688)
గృహం
న్యూఅశోక(ఫోన్–244885)
జవాన్
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
ఎంసీఏ
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

ప్రమాదకరం..



పలిమెల: మండలంలోని గ్రామాలకు చేరు కోవడానికి అనేక మూలమలుపులను దాటవలసి ఉంటుంది. మూలమలుపులు వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేక పోవ డంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రజలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసు కెళ్లిన ప్రయోజనం లేదని గ్రామస్తులు వాపో తున్నారు. అధికారులు స్పందించి మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పాఠశాలకు బెంచీలు వితరణ



పాఠశాలకు అందజేసిన బెంచీలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశాఖ ట్రస్టు ఆధ్వర్యంలో 50 బెంచీలను సోమవారం వితరణ చేసినట్లు హెచ్‌ఎం సతీష్ తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ మాధవి సహకారంతో బెంచీలను అందజేసినట్లు హెచ్ఎం పేర్కొన్నారు.

కాటారం ఎస్సైకి సన్మానం



కిరణ్‌ను సన్మానిస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

కాటారం: కాటారం ఎస్సైగా గత కొంత కాలంగా విధులు నిర్వ ర్తిస్తూ ఇటీవల సీఐగా పదోన్నతి పొందిన తెలబోయిన కిరణ్‌ను సోమవారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఘనంగా సన్మానించారు. పూలమాల, శాలువాతో సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు ఎస్సైగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన సేవలు ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచు కుంటారని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గైని రమేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి చీర్ల శ్రావణ్‌కుమార్, కోశాధికారి కారెంగల సమ్మయ్య, ఉపాధ్యక్షుడు పెండ్యాల రంజిత్, సంయుక్త కార్యదర్శి మెండ మల్లేష్, వేముల బొర్రాజు, దావు రాంరెడ్డి, నార సారయ్య, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, అరిగెల జనార్దన్, రమేష్, దేవ దాస్, ఈర్నాల సుమన్, రమేష్, పెండ్యాల సతీష్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు



మంథనిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



మంత్రి ఈటలకు జెడ్పీటీసీ సరోజన పుష్పగుచ్ఛం



సెంటినరీకాలనీలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

మంథని: మంథనిలో కాంగ్రెస్ నాయకులు నూతన సంవ త్సర వేడుకలు నిర్వహించారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో వార్డు సభ్యుడు టి. రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపా సులు కాల్చారు. శ్రీధర్‌బాబు గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్య కర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ కార్యక్ర మాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మంథని ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, నాయకులు నూకల బానయ్య, ఆజీంఖాన్, సెగ్గెం రాజేశ్, మంథని సురేష్,తో పాటు పలువురు పాల్గొన్నారు. అలాగే మంథ నిలో పర్యటిస్తున్న మంత్రి ఈటల రాజేందర్‌కు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మంథని జెడ్పీటీసీ మూల సరోజన బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

రామగిరి(సెంటినరీకాలనీ): నూతన సంవత్సర వేడుక లను పురస్కరించుకొని సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని అభ్యామందిర్ చర్చ్‌లో మాజీ జెడ్పీ టీసీ గంట వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరికి సుభాలు కలుగాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ముల్కూరి శ్రీనివాస్, నాయకులు నూనె రాజేశం, కళాధర్‌రెడ్డి, మేకల మారుతి పాల్గొన్నారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం, పలుగుల, మద్దులపల్లి, అన్నారం గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకలను యువతీ,యువకులు ఘనంగా జరుపుకు న్నారు. ఆదివారం రాత్రి పాత సంవత్సరానికి గుడ్‌బై చెప్పుతూ...కొత్త సంవత్సరానికి ఆనందోత్సాహంతో స్వాగతం పలికారు. గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద కేకు లు కట్ చేసి పంపిణీ చేశారు. కాళేశ్వరంలో ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరు గకుండా అంతరాష్ట్ర వంతెన నుంచి మెట్‌పల్లి, కాళేశ్వరం గ్రామాల్లో ప్రత్యేకంగా బందోబస్తు నిర్వహించారు.

మహదేవపూర్‌లో...

మండలంలో ఆంగ్ల నూతన సంవత్సర సంబురాలు అంబరాన్నంటాయి. ముందెన్నడు లేని విధంగా ఈసారి పోలీసు శాఖ పలు ఆంక్షలు విధించడంతో ప్రశాంతంగా వేడుకలు జరిగాయి. మండలంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి, నాగేంద్రగిరి అయ్యప్ప స్వామి, శ్రీమందరగిరి వెంకటేశ్వరస్వామి, సూరారం శివకేశవ ఆలయం, అంబటపల్లి అమరేశ్వరస్వామి దేవస్థానంలో పూజలు, పలు చర్చిల్లో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ, పార్టీల కార్యాలయాలతో పాటు కుల సంఘాలు, ప్రజాసంఘాలు, యువజన సంఘాలు కేకు కట్ చేసి పంపిణీ చేశారు. డీజేల హోరును యువతి యువ కులు నృత్యాలు చేసి రంగులు చల్లుకొని సంబురాలు జరు పుకున్నారు. వేడుకలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాటారం డీఎస్పీ కేఆర్‌కే ప్రసాదరావు ఆధ్వర్యంలో రెండు రోజులు ముందునుంచి అనేక ఆంక్షలు విధించడంతో పాటు 48 గంటల పాటు ఇసుక లారీలను బంద్ చేయించారు.

కాటారంలో...

కాటారం: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వ హించారు. యువత, విద్యార్థులు, ఆయా పార్టీల నాయ కులు కేరింతల మధ్య అర్ధరాత్రి కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి, ఆనంద ధర్మ శాస్త్ర ఆలయాల్లో భక్తుల సందడితో నెలకొంది. స్వామి వార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలో

మండలంలోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సీఐ శంకర్‌రెడ్డి, ఎస్సై టి.కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు తెల్లవారు జాము వరకు గ్రామగ్రామాన పెట్రో లింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపిన వారికి, సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు. పలువురి వాహనాలను అదుపు లోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

మల్హర్‌లో..

మల్హర్: మండల వ్యాప్తంగా 2018 నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమ వారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకు న్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

కాటారం:మండల కేంద్రంలోని శ్రీ ఆనందధ ర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో సోమ వారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వామి మాలాధారణ భక్తులకు మహాఅన్నదాన కార్య క్రమం నిర్వహించారు. సుమారు 200 మంది స్వాములకు అన్నదానం కార్యక్రమం చేప ట్టారు. అంతకుముందు స్వామి వారికి అభి షేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. గురు స్వాములు పుల్లూరి రాజేశ్వరరావు, బచ్చు అశోక్, వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, రాజు, ఎంపీటీ సీ పంతకాని సమ్మయ్య, చీమల సందీప్, కొట్టె ప్రభాకర్, మంత్రి నరేశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

మహాముత్తారం: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని బోర్లగూ డెం ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు మీనాజీపేటలో గల శ్రీరంగనాథస్వామి ఆల యంలో భక్తులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఇంటర్వ్యూ



రాజమణి
అంశం : భూ రికార్డుల శుద్ధీకరణ
తహసీల్దార్, కమాన్‌పూర్



ప్రశ్న: మండలంలో చేపట్టిన భూ రికార్డుల శుద్ధీకరణ సర్వే ఎలా జరిగింది.?

జవాబు: మండలంలోని 11 రెవెన్యూ గ్రామా ల్లో భూ రికార్డుల శుద్ధీకరణ సర్వే ఈ నెల 31తో ముగిసింది.

ప్రశ్న: మండల పరిధిలో ఎన్ని సర్వే నంబర్లు ఉన్నాయి, ఎన్ని ఎక రాల భూమి ఉంది.?

జవాబు: మండల పరిధిలోని 11 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 2934 సర్వే నంబర్లలో 6466 ఎకరాల భూమి ఉంది.

ప్రశ్న: సర్వేలో భూ సమస్యలను పరిష్కరించారా.?

జవాబు: భూ రికార్డుల సర్వేలో భాగంగా ఆయా గ్రామాల్లో ఎలాంటి సమస్య లేకుండా ఉన్న భూములను అక్కడే పరిష్క రించి రికార్డుల్లో నమోదు చేసి ఆన్‌లైన్ చేశాం.

ప్రశ్న: తుది జాబితాను ఎప్పుడు ప్రకటిస్తారు.?

జవాబు: ఇప్పటి వరకు పట్టాదారులను నుంచి వన్-బీ నఖల్‌తో అభ్యంతరాలను స్వీకరించాం. నాలుగు రోజుల క్రితం రెవెన్యూ సిబ్బంది నూతనంగా తయారు చేసిన పహాణీలో నమోదు చేసిన వివరాలు వివరించడం జరిగింది. మంగళవారం నుంచి రెవెన్యూ నిర్వహిస్తున్న గ్రామసభల్లో తుది జాబితాను ప్రకటిస్తాం. కావున ఆయా గ్రామాల్లో నిర్వహించే సభలకు పట్టాదారులు, ప్రజలు హాజరు కావాలని ఆదేశించాం.

- కమాన్‌పూర్

మంగళవారం । జనవరి । 2 । 2018 సాక్షి



ఉత్తమ రైతు అనంతస్వామిని సన్మానిస్తున్న మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి

దిగుబడుల్లో దిట్ట

సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం • పెట్టుబడి తక్కువ • కొత్త విత్తనాలతో ప్రయోగం

ఒకే జిల్లా నుంచి ఐదుగురు ఉత్తమ రైతులు • మంత్రుల చేతులమీదుగా సత్కారం

జగిత్యాల అగ్రికల్చర్: రైతులందరూ వ్యవసాయం చేస్తారు.. అధిక దిగుబడి మాత్రం కొందరికే సాధ్యం. వరి పంట పండించడమే కాదు, దిగుబడి సాధించడంలోనూ కొందరిది అందెవేసిన చేయి. మరికొందరు రైతులు పైసా ఖర్చు చేయకుండా జీరో బేస్డ్ బడ్జెట్ ద్వారా ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ దిగుబడి తీయడంలో దిట్ట. వినూత్నంగా వ్యవసాయం చేస్తూ రాష్ట్ర స్థాయిలో జగిత్యాల జిల్లాకు చెందిన ఐదుగురు ఉత్తమ రైతులుగా ఎంపికయ్యారు. వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ చేతులమీదుగా సత్కారం అందుకున్న ఉత్తమ రైతులపై ప్రత్యేక కథనం.



సన్న రకం వరి సాగులో 'పిడుగు'

కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన పిడుగు సందయ్య ఏటా సన్న రకం వరి సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నాడు. సాధారణంగా రైతులు ఎకరాకు 20 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధిస్తే సందయ్య మాత్రం 39 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించడం విశేషం. బీపీటీ–5204 రకాన్ని సాగు చేయడంలో ఈయన దిట్ట. పురుగులు, తెగుళ్లు రాకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పంటను కాపాడుతుంటాడు. వరి పంటనే కాకుండా పసుపు పంట సాగు చేస్తుంటాడు.



అన్నీ సేంద్రియ పద్ధతుల్లోనే..

బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన మ్యాడ జనార్దన్ అన్ని పంటలు సేంద్రియ పద్ధతుల్లోనే సాగు చేస్తుంటాడు. వరితోపాటు పసుపు, మిర్చి, కూరగాయలు సాగుచేస్తున్నాడు. ఆవు మూత్రం, పేడతో జీవామృతం, ఘనామృతం పంటలకు అందిస్తుంటాడు. వరి పంటలో ఎలాంటి ఎరువులు వేయకుండా ఎకరాకు కనీసం 35 క్వింటాళ్ల దిగుబడి తీయడం గమనార్హం. అన్ని రకాల పంటలు ఈయన తోటలో దర్శనమిస్తుంటాయి. మిశ్రమ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు.



'మిట్టపల్లి' ప్రకృతి వ్యవసాయం...

బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి రాములు వరి, మామిడి పంటలు సాగు చేస్తాడు. ఐదేళ్లుగా వరి పంటకు ఒక్క బస్తా కూడా రసాయన ఎరువు వేయలేదు. కేవలం ఆవు మూత్రం, పేడతో పంటల సాగులో అద్భుతాలు సృష్టిస్తున్నాడు. ఈయన పొలాన్ని శిక్షణ ఐఎఎస్‌ల బృందం సందర్శించి తోటలోని మట్టిని ముద్దాడటం విశేషం. మామిడి తోటను మూడేళ్లుగా ఏనాడూ దున్నింది లేదు. అయినా తోటి రైతుల కంటే అధిక దిగుబడి, ఆదాయం పొందుతున్నాడు. వరి పొలంలో సన్న రకం వడ్లు సాగు చేసి వాటిని బియ్యంగా మర ఆడించి వినియోగదారులకు అమ్ముతున్నాడు.

కొత్తరకం విత్తనాలతో ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి

జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెల్మ మాధవరెడ్డి పొలాస వ్యవసాయ శాస్త్రవేత్తలు తయారు చేసిన జేజీఎల్–24423 వరి రకాన్ని సాగు చేసి ఎకరాకు 40 క్వింటాళ్ల దిగుబడి సాధించాడు. ఎక్కడ ఏ కొత్త రకం దొరికినా తన పొలంలో సాగు చేస్తుంటాడు. వరిలో అన్ని రకాల యాజమాన్య పద్ధతులు పాటించడంలో దిట్ట. వరి పంటనే కాకుండా వాణిజ్య పంట పసుపు, వేసవిలో టమాటా సాగు చేస్తూ మంచి దిగుబడి సాధిస్తున్నాడు. తాను సాగు చేసిన వరి విత్తనాలను ఇతర జిల్లాల నుంచి రైతులు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇటీవల మాధవరెడ్డిని సన్మానించారు.



వరి సాగులో రారాజు

రాయికల్ మండలం ఇటిక్యాలకు చెందిన అనంతస్వామి వరి సాగులో రారాజు. పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగిస్తూ అధిక దిగుబడి సాధిస్తున్నాడు. వరి నారు నుంచి పంట కోసే వరకు అన్ని రకాల యజమాన్య పద్ధతులు పాటిస్తుంటాడు. సీజన్‌తో సంబంధం లేకుండా ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి తీస్తుంటాడు. చిన్న వయసులో అనుభవమున్న రైతుల కంటే కూడా అధికంగా దిగుబడి సాధిస్తూ తోటి రైతులతోపాటు వ్యవసాయాధికారులను ఆకర్షించడం విశేషం.



రైతులను ప్రోత్సహించాలని..

రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అత్యధిక దిగుబడులను తీసిన రైతులను రాష్ట్ర స్థాయిలో మంత్రులు సన్మానించడం జరిగింది. దీనివల్ల ఇతర రైతుల్లో పోటీ పెరిగి మరింతమంది రైతులు అధిక దిగుబడులు తీసే అవకాశం ఉంది. వరి పంటలో ఇతర జిల్లాలోని రాని దిగుబడులు జగిత్యాల జిల్లా రైతులు సాధించారు. – డి.రాజేశ్వర్, ఏడీఏ, జగిత్యాల





సిరిసిల్లలో శుభాకాంక్షలు చెబుతున్న చిన్నారులు

హ్యాపీ న్యూ ఇయర్





మంథనిలో కేక్ కట్‌చేస్తున్న మంత్రి ఈటల రాజేందర్



కరీంనగర్‌లో యువత కేరింత..



గురుకుల పాఠశాలలో ఎదుట ముగ్గు వేస్తున్న విద్యార్థినులు

వేములవాడ/కొండగట్టు/ధర్మపురి/సప్తగిరికాలనీ(కరీంనగర్)/సిరిసిల్లకల్చరల్/పెద్దపల్లిటౌన్/ఓదెల: కొత్త సంవత్సరం ప్రారంభమైంది. కొత్త ఆశలు, కొంగొత్త ఆశయాలతో ఉమ్మడి జిల్లా ప్రజలు 2018 ప్రారంభాన్ని పండుగలా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 2017కు ఘనంగా వీడ్కోలు చెప్పి కొత్త ఉత్సాహంలో న్యూ ఇయర్‌కు వెల్‌కం చెప్పారు. ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. కేక్‌లు కట్‌చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ ఆలయాలన్నీ సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. వేకువ జామునుంచే భక్తులు దైవ దర్శనం కోసం క్యూ కట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, ఓదెల ఆలయాలను మామిడి తోరణాలు, పూల మాలలతో అలంకరించారు. రాజరాజేశ్వరస్వామి, లక్ష్మీనృసింహస్వామి, ఆంజనేయస్వామి, మల్లికార్జునస్వామివారలకు అర్చకులు ప్రత్యేక పూజులు చేశారు. అనంతరం భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చారు. తమ ఇష్టదేవుళ్లకు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు ఏడాదంతా ఆనందంగా గడాలని మొక్కుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం చిన్నాపెద్ద తేడా లేకుండా అందరూ బంధుమిత్రులు, ఆత్మీయులను కలిశారు. స్వీట్లు, పూలు, బొకేలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదిలో ఆశలు, ఆకాంక్షలు ఫలించాలని ఆకాంక్షించారు. కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు కేక్ కట్ చేశారు.





రామగుండం కమిషనరేట్‌లో కేక్ కట్‌చేస్తున్న సీపీ దుగ్గల్, కరీంనగర్ ఫిలిం భవన్‌లో ఎమ్మెల్సీ నారదాసు..



కరీంనగర్‌లో నృత్యం చేస్తున్న యువతులు



ఇంటి ఎదుట ముగ్గు వేస్తున్న యువతులు





కొండగట్టులో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బొడిగె శోభ దంపతులు





జగిత్యాల కలెక్టర్ శరత్‌ను సత్కరిస్తున్న ఆలయ ఏఈవో, ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకులు



సిరిసిల్ల సాయిబాబా ఆలయంలో..



కొండగట్టు అంజన్న ఆలయంలో రద్దీ



ఓదెల మల్లన్న ఆలయంలో వేసిన పెద్దపట్నం



పెద్దపల్లి రామలింగేశ్వరస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు



వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ..